


గణపతి ఉత్సవాలు

స్వదేశంలో - స్వధర్మంలో

ఎందుకు ?



'లోకమాన్య' బాలగంగాధర తిలక్




వ్యాఖ్యాత : శ్రీరాజీవ్ దీక్షిత్

పుస్తక అనువాదము

అనంతకుమార్, D.F.T.,

గణపతి ఉత్సవాలు ఎందుకు ?



శ్రీ రాజీవ్‌దీక్షిత్ వారి ప్రవచనములు

తెలుగు పుస్తక అనువాదము
అనంతకుమార్, D.F.T.

ప్రథమ ముద్రణ : 2014, మార్చి

ప్రతులు : 1000

పుస్తక అనువాదము : అనంతకుమార్, D.F.T.
ఫోన్ : 92909 51930
MAIL : ananth.n.idhi@gmail.com

ప్రతులకు : సాహిత్యనికేతన్
భారత్ ప్రకాశన్ ట్రస్టువారి పుస్తక విభాగం
ఏలూరు రోడ్, గవర్నరు పేట,
విజయవాడ - 520 002.
ఫోన్ : 0866-6667421
సెల్ నెం : 92901 86481

సాహిత్యనికేతన్
3-4-852, బర్కత్‌పురా,
హైదరాబాద్ - 500 027.
ఫోన్ : 040-27563236

ఛాయా చిత్రములు : గురుశంకర్
సెల్ నెం : 8686484544

వెల : రూ. 30/-

ఓం శ్రీ గురుభ్యోనమః
ఓం గం గణపతియే నమః

శ్రీ వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా ముపమశ్రవస్తమమ్
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణాస్పత ఆనః శృణ్వన్నూతిభిః సీదసాదనమ్॥

గురుర్‌బ్రహ్మ గురుర్‌విష్ణుః గురుర్‌దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్ పరమ్ బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
తత్‌పదమ్ దర్శితం యేన తస్మై శ్రీగురవేనమః॥

శ్రీ విఘ్నేశ్వరుడు సాక్షాత్ పరమ్ బ్రహ్మ స్వరూపుడు అని అథర్వణ శీర్షం చెప్పుచున్నది. మనదేవతలు భారతదేశ అఖండత్వానికి ప్రతీకలు, ముఖ్యంగా ఆదిదేవునిగా ప్రప్రథమంగా పూజించవలసినది విఘ్ననాయకుడినే. అంటే విఘ్నములను నాశనం చేసేవాడు. మన సంకల్పములు సిద్ధిపొందాలంటే, ఏ విధమైన ఆటంకాలు రాకుండా, ఏ శుభకార్యాలు అయినా నిర్విఘ్నంగా పూర్తి కావాలంటే మొదటగా విఘ్నాలను నాశనం చేసి మనలను అనుగ్రహించేవాడు విఘ్న + ఈశ్వరుడు (దైవం) విఘ్నేశ్వరుడు.

శ్రీ కాజన సాయిబాబు
7893557559

మహాగణాధిపతయే నమః

సంకల్పమే సమస్తాన్నీ సృష్టిస్తుంది. పద్మనాభుని సంకల్పమే ఈ చరాచర ప్రకృతిగా మనముందు వున్నది. మహర్షుల సంకల్పమే వేద వాఙ్మయము. ఇలా మహానుభావుల సంకల్పమే మహాకార్యాలు చేయిస్తుంది. అలాంటి ఎందరో మహానుభావులలో ఒకరు "శ్రీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్". వీరి దృఢ సంకల్పమే, మన భారతావనికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టింది. వీరి సంకల్పం వెనుక, మహాగణపతి ఆశీర్వాదం ఎలా ఉన్నదో తెలియజేయటమే. శ్రీ రాజీవ్ దీక్షిత్ వారి **"గణపతి ఉత్సవాలు ఎందుకు"** అనే ప్రవచనాలు. వీటి ఉద్దేశ్యంలో మనమింకా పూర్తి స్వతంత్రులం కావాలి, అందుకు మనమందరం సంకల్పబద్ధులం కావాలి. గణపతి ఉత్సవాల వెనుక ఉన్న ఉద్దేశ్యం పూర్ణమవ్వాలి. శ్రీ రాజీవ్‌దీక్షిత్ వారి ప్రవచనాలు అందరికీ చేరాలి. అందుకు ఈ ప్రవచనాలను తెలుగులో అందించిన ఆరోగ్య రహస్య సంస్థవారికి కృతజ్ఞతలు. వీటిని పుస్తకరూపములో చేయటానికి సహకరించిన 'గురుసత్తా' ఆశ్రమ స్థాపకులు, కాశీ పండితులు శ్రీశ్రీశ్రీ రుద్రగుప్త పాదాచార్యులు. వీరికి మా నమఃసుమాంజలులు. ఈ కార్యంలో మాకు అన్ని విధాల సహకరించిన సత్యాన్వేషకులు శ్రీ కాజన సత్యసాయిబాబుగారికి ధన్యవాదములు.

ఇట్లు,

అనంతకుమార్

గణపతి ఉత్సవాలు ఎందుకు ?

మిత్రులారా, యువజనులారా ప్రతిఏటా మనం వినాయకచవితి ఉత్సవాలను వైభవోపేతంగా జరుపుకుంటాం. మనదేశంలో ఎంతో సంబరంగా పెద్దవేడుకగా చేసుకునే పెద్ద పండుగలలో వినాయకచవితి ఒకటి. ఐతే మనదేశంలో ఒకప్పుడు ఈ వినాయకచవితి ఉత్సవాలను జరుపుకోవటానికి అనుమతి లభించేది కాదు. నేడు మనం పూర్తి స్వేచ్ఛతో వినాయక విగ్రహాల్ని ప్రతిష్ఠిస్తూ ఉన్నాం. ఎంతో చక్కగా గణేషుడిని అలంకరిస్తూ ఉన్నాం. వేడుకల అనంతరం వైభవోపేతముగా మూర్తి నిమజ్జన ఉత్సవాలను జరుపుకుంటూ ఉన్నాం.

అయితే మనదేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తున్న కాలంలో, ఈస్టిండియా కంపెనీ మనదేశంలో కొనసాగిన కాలంలో, ఈ విధమైన ఏ ఉత్సవాన్ని కూడా జరుపుకోవడానికి అనుమతి ఉండేదికాదు. భారతీయులు అధికసంఖ్యలో ఒక చోట గుమిగూడటానికి, సంఘటితం కావడానికి, అనుకూలమైన ఏ పండుగనూ ఆంగ్లేయులు అనుమతించేవారు కారు. ఇటువంటి ఎంతో గొప్ప ధార్మిక కార్యకలాపాలపైన, సామాజిక కార్యకలాపాలపైన, చట్టపరమైన నిషేధం కొనసాగుతూ ఉండేది. ఆంగ్లేయ ప్రభుత్వం ఒక చట్టం రూపొందించింది. దానినే మనం నేడు సెక్షన్ 144 అనిపిలుస్తూ ఉంటాం. నాడు ఏ పోలీసు వ్యక్తిని అడిగినా 144వ సెక్షన్ విధించబడి ఉన్నది అని చెప్పేవారు. ఆంగ్లేయులు ఈ చట్టాన్ని ఎందుకు రూపొందించారు? భారతీయులు ఎవ్వరూ నలుగురు, ఐదుగురు కలిసి ఒక చోట ఉండకూడదు. ఐదుగురు భారతీయులు ఒక్కచోట చేరకుండా ఉండటానికి గాను ఈ చట్టం రూపొందించబడింది. ఇక అటువంటి పరిస్థితులలో ఎప్పుడైనా వేలసంఖ్యలో ఒక చోట కలిసే అవకాశం ఎక్కడ ఉంటుంది.

కనుక, నాటి పరిస్థితులలో మనం బానిసలుగా ఉండేవాళ్ళం. ఆంగ్లేయుల ప్రభుత్వం కొనసాగుతూ ఉండేది. ఆ కాలంలో ఇటువంటి ఉత్సవాలు జరుపుకోవడం ఆంగ్లేయుల పరిభాషలో చట్టపరమైన నేరంగా పరిగణించబడుతూ ఉండేది. ఆంగ్లేయ ప్రభుత్వం ఈ విధమైన ఉత్సవాలను అంగీకరించనటువంటి రకరకాల

నిషేధాలను విధించబడుతున్నటువంటి **నాటి కఠిన పరిస్థితులలో శ్రీ లోకమాన్య బాలగంగాధరతిలక్** సామూహికముగా ఈవేడుక జరుపుకునే ఉద్యమాన్ని ప్రారంభించారు. **ఇప్పుడు చెబుతున్నది 1893 నాటి మాట.** అప్పటిలో శ్రీ లోకమాన్య బాలగంగాధరతిలక్. గణపతి మహోత్సవాలను సామూహికముగా జరుపుకునే పద్ధతిని ప్రారంభించారు. ఎవరింట్లో వారు ఈ పండుగను ఎలాగూ జరుపు కోవచ్చు. ఆంగ్లేయుల కాలంలో కూడా ఎవరింట్లో వారు పండుగ చేసుకోవటానికి ఏ ఇబ్బందీ ఉండేదికాదు. కానీ సామూహికంగా ఒక గొప్ప సమ్మేళనాన్ని నిర్వహించటం, జనులు అందరూ కలసి ఉత్సవంలా జరుపుకోవడం నాడు వీలుపడేది కాదు. అప్పుడు శ్రీ లోకమాన్య తిలక్ మహాశయుడు ఈ కార్యాన్ని ప్రారంభించాడు. ఆయన ఏమి చేశారు, ప్రతి ఊరికీ వెళ్ళి గణపతి మండపాన్ని స్థాపించమని అందరితో చెప్పేవారు. దానిని అనుసరించి అందరూ పాటించేవారు.

ఆపైన లోకమాన్య తిలక్ చెప్పేవారు. **"ఆంగ్లేయులు ఏమన్నా, ఆంగ్లేయ రక్షకభటులు ఏమి చేసినా,** మనం ఈ సామూహిక మహోత్సవాన్ని జరుపుకొని తీరవలసినదే," ఇలా 1893 లో వారు గణపతి ఉత్సవాలను సామూహికముగా నిర్వహించడం మొట్ట మొదటగా మహారాష్ట్రలో నిర్వహించారు. ఊరూరా గణపతి మండపాలను స్థాపించి దానితో ఏం జరిగేది ? ఎక్కడెక్కడ అయితే ఈ వినాయక మండపాలను ఏర్పాటు చేసేవారో. అటువంటివి ఏర్పాటు చేసిన యువకుల పై ఆంగ్లేయులు లాఠీలను ఝుళిపించేవారు. లేదా వారిపై తూటాలనైనా గురిపెట్టేవారు. ఈ లోకమాన్య తిలక్ మహాశయులు ఇచ్చిన ప్రేరణ స్ఫూర్తి ఎంతటి మహోన్నతమైనదంటే ఆంగ్లేయులు లాఠీలను జుళిపించినా, తూటాలను గురిపెట్టి గుళ్ళనే వర్షించినా, ఈ ఉత్సవాలను జరిపి తీరవలసినదే అని నాటి యువత భావించేది.


అప్పట్లో మన సమాజం అంతటి లోనూ ఒక భయాన్వితమైన వాతావరణం ఉండేది. అందరూ బిక్కుబిక్కుమంటూ ఉండేవారు. ఆంగ్లేయుల పోలీసులు ఎప్పుడు

వచ్చిమీదపడతారో లేదా మనపై తుపాకీ గుళ్ళను పేలుస్తారేమో, లేదా. మనల్ని తీసుకెళ్ళి జైళ్ళలో బంధిస్తారేమో అని అందరూ భయపడుతూ ఉండేవారు. ఎందుకంటే, ఆంగ్లేయుల చట్టాలు అంత పటిష్ఠంగా ఉండేవి. వారికి అడ్డూ అదుపు లేని అధికారం ఉండేది. అందుకే అందరూ ఎప్పుడూ భయకంపితులై ఉండేవారు. వారు ఎంత తీవ్రమైన భయానికి లోనయ్యేవారంటే, మనం ఊహించలేము. నేటికి దాదాపు 100 సంవత్సరాల క్రితం విషయాన్ని మనం తెలుసుకుంటున్నాము. అప్పట్లో ఏ గ్రామంలోనికైనా ఒక క్రింది స్థాయి పోలీసు వచ్చాడు అంటే ఆ ఊరు ఊరంతా తలుపులు బిగించుకుని లోపల కూర్చునేది. ఒక్క రక్షకభటుడు తన వద్ద ఏ ఆయుధాలు లేకపోయినాసరే కేవలం పోలీసు దుస్తులు ధరించి ఆ ఊరిలోకి వెళ్ళడంతోటే అందరూ భయంతో ఇళ్ళలోకి పోయి తలుపులు బిగించుకొనేవారు. ఆంగ్లేయులు పోలీసులు అంటే అంతటిభయం ఉండేది. దానికి తోడు ఆంగ్లేయ ప్రభుత్వం ఎన్నో అరాచకాలను సృష్టించింది. పోలీసులతో పాటుగా ఒక్కోసారి జనులను హింసించటానికి సైనిక దళాన్ని కూడా పంపిస్తూ ఉండేది. ఇలా దేశమంతటా అరాచకాన్ని సృష్టించింది. ఆంగ్లేయుల ప్రభుత్వం వారి పరిపాలనా యంత్రాంగం తిలక్ మహాశయుడు గమనించాడు.

భారతీయుల మనసులలో నుంచి ఈ భయం తొలగనంతవరకూ, వారు తమలోని ఈ భీతిని బయటకు ప్రాలదోరనంతవరకూ, వారు ఆంగ్లేయులను ప్రతిఘటించలేరు. అందుకని లోకమాన్య తిలక్ మహాశయుడు ఎప్పుడూ ఇదే విషయమై చింతిస్తూ ఉండేవాడు. నేను ఏమి చేస్తే ఈ మనుషులలోని భయం తొలగి, వీరు ధైర్యంగా ముందుకు రాగలగుతారు. ఆంగ్లేయులు తమను కొట్టినా, హింసించినా, జైళ్ళలో బంధించినా, తమపై తూటాల వర్షం కురిపించినా, వారు ఎటువంటి భయమూ లేకుండా ఎదిరించగలగాలంటే నేను ఏమి చెయ్యాలి. సాహసవంతులై ధైర్యంగా ఉత్సాంగా జనులు ఇళ్ళనుండి బయటకు వచ్చి దేశం కోసం ఏదైనా సాధించటానికి సిద్ధపడాలంటే అందుకు నేను ఏమి చేయాలి అని, ఆలోచించగా ఆలోచించగా ఆయనకు ఒకసారి ఈ విషయం స్ఫురించినది.

ఏదైనా ధార్మిక కార్యక్రమాన్ని సామూహికంగా ఆచరించే విధానాన్ని రూపొందించాలి ఎందుకంటే మనదేశంలోని అందరిలోనూ ధార్మిక విషయాలపై

శ్రద్ధ ఎక్కువగా ఉంటుంది. అది ఎంతో సహజమైన విషయం. ఎందుకంటే మనదేశంలో వెలసిల్లిన సనాతన సంస్కృతి పునాదులు ఎంతో పటిష్టమైనవి. అవి ఈనాటివి కావు. వేల సంవత్సరాల పురాతనమైనవి. కనుక, తిలక్ మహాశయుడు కూడా అదే విధంగా ఆలోచించాడు. దానితో వారు **1893లో ఈ గణపతి ఉత్సవాలను సామూహికంగా నిర్వహించాలని ప్రకటించారు. వారు మొట్టమొదటిసారిగా పూణే సమీపంలోని ఒక గ్రామంలో ఈ విధంగా ప్రకటించారు.** ఆ తరువాత ఊరూరా తిరిగి వారు జనులందరికీ ఉద్బోధించారు. మనము వినాయకచవితి మహోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి. ఆ మహోత్సవ కారణంగా జనులందరూ ఒక్కటి కావాలి. ఈ నిర్వాహక మండలిని ఏర్పాటు చెయ్యడంలో తన ఉద్దేశ్యం జనులను సంఘటిత పరచడమే.



ఆంగ్లేయ ప్రభుత్వాన్ని ప్రతిఘటించటానికి గాను ఏదో ఒక రకంగా ఆయన గ్రామప్రజలను సంఘటిత పరచవలసి ఉంది. అందుకే ఆయన ఊరూరు తిరిగి జనులను సంఘటితపరచడం మొదలు పెట్టారు. వారందరూ ఏ పేరుతో సంఘటితమౌతారు అంటే, గణపతి ఉత్సవాల పేరుతో సంఘటిత మౌతారు అని. ఇలా 1893 తరువాత వారు ప్రతిగ్రామానికి తిరిగి గణపతి మండళ్ళను స్థాపించటం మొదలుపెట్టారు. ఆయన ఏర్పరచుకున్న మొట్టమొదటి లక్ష్యం నేడు మహారాష్ట్రగా పిలువబడుతున్న ఆ ప్రాంతం అంతా ప్రతిగ్రామం లోనూ

గణేషమండపాలను స్థాపించబడాలి. ఈ గణపతి ఉత్సవముల పేరుతో జనులను సంఘటితపరచి, ఒక ఉన్నతమైన కార్యానికై వారికి ప్రేరణను అందించాలి. అందుకై వారు పర్యటించడం ప్రారంభించారు. అప్పట్లో ఆయన న్యాయవాదిగా పనిచేసేవారు. ఆయన ఎంతో పేరున్న వకీలు. అయితే ఈ న్యాయవాద వృత్తి మరియూ ఈ దేశ సేవ రెండింటినీ ఒకేసారి కొనసాగించడం కష్టమని ఆయనకు తోచింది. ఎందుకంటే న్యాయవాదవృత్తికి చాలా ఎక్కువ సమయం కేటాయించవలసి వుంది. ఆయన ఆలోచించారు నేను న్యాయవాదినే నా వృత్తి న్యాయవాదవృత్తి కానీ, న్యాయస్థానం ఆంగ్లేయులది. న్యాయాలు ఆంగ్లేయులు నిర్మించినవి. న్యాయస్థానంలో అనుసరించే పద్ధతులు అన్నీ ఆంగ్లేయులవే కానీ నా ఉద్దేశ్యం మాత్రం ఆంగ్లేయులను ఈ దేశం నుంచి బయటకు ప్రాలద్రోలటం. కాబట్టి నేను ఆంగ్లేయుల న్యాయస్థానానికి వెళ్ళి న్యాయవృత్తిని అవలంబిస్తూ వారు రూపొందించిన న్యాయాలను బట్టే జనులకు న్యాయం అందించటానికి ప్రయత్నించడం ఎంత మాత్రమూ సముచితం కాదు అని ఇలా భావించి వారొక విప్లవాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. నేను ఇక ఈ వృత్తిని అవలంభించను అని నిర్ధారించుకున్నారు. ఇకపై తన జీవితాన్ని, సామర్థ్యాన్ని దేశం కోసమే వెచ్చిస్తాను అని నిర్ణయించుకున్నారు. కానీ, వారి ధర్మపత్ని అందుకు వ్యతిరేకించింది. ఇలా చేస్తే మనకు డబ్బు ఎలా వస్తుంది. మనం ఎలా బ్రతుకుతాము అని ఆమె వాపోయింది. ఆయన అన్నారు ఏమీ చింతించవలసిన అవసరం లేదు. నేను ఈ ఆంగ్లేయుల న్యాయస్థానానికి వెళ్ళి అక్కడ పని చేయలేను. భారతావనిని బానిస సంకెళ్ళనుంచి విముక్తం చెయ్యటమే నా ప్రధాన బాధ్యత.

ఇలా వారు న్యాయవాద వృత్తిని విడిచిపెట్టి పూర్తిగా ఈ కార్యక్రమంలోకి దిగారు. ఊరూరు తిరిగి, మండపాలను, స్థాపించి, వైభవోపేతంగా ఉత్సవాలను నిర్వహింపజేశారు. ఇలా చేయటం వెనుక వారికి రెండు ఉద్దేశ్యాలు ఉన్నవి. ఒకటి గ్రామంలోని జనులందరిని సంఘటిత పరచటం, రెండవది వారి మనసులలోని భయాన్ని తొలగించడం. మీకు తెలుసు కదా గణపతి విఘ్ననాశకుడు

అని మనందరి విశ్వాసం. ఏరకమైన అడ్డంకులనైనా తొలగించే దేవుడు ఆయన. అందుకే మనం ఏ సమున్నత కార్యాన్ని ఆరంభించినా ఆ కార్యం ఏ విఘ్నాలు లేకుండా సుసంపన్నం కావడంగాను మనం మొదట గణపతిని పూజిస్తూ వుంటాం. తిలక్ మహాశయుడు గ్రామ గ్రామానికి వెళ్ళి ఇలా బోధించేవారు. "చూడండి ఈ గణపతి విఘ్న హర్త మీరు వినాయకుడిని పూజించినట్లు అయితే మీ విఘ్నములన్నింటినీ తొలగిస్తాడు. ఆంగ్లేయ ప్రభుత్వం మీ పనులను ఆటంకం కలిగిస్తుంది. అరాచకాలను సృష్టిస్తూంది. ఆ అవరోధాలన్నింటినీ తొలగించే పని గణపతి చేస్తాడు".

ఇది విన్న జనులలో కొద్దిగా ధైర్యం కలిగింది. ఊరూరు తిరిగి ఈ విధమైన ప్రసంగాలు ఇవ్వడంలో జనులందరిలోనూ ధైర్యం పెరిగింది. జనులు క్రమంగా సంఘటితమై మండళ్ళుగా ఏర్పడటం మొదలయ్యింది. ఆంగ్లేయులకు ఎంతో ఇబ్బందిగా పరిణమించింది. ఒక వైపు లోకమాన్య తిలక్, గణపతి మండళ్ళను ఏర్పాటు చేసిన కొద్దీ ఆంగ్లేయుల వీటిని ఏ విధంగా తొలగించాలి అని ఆలోచించేవారు. ఈ గణపతి మండళ్ళను ఏర్పాటుచేసేవారి మీద తప్పుడు కేసులను బనాయించేవారు. జైళ్ళలో పెట్టేవారు. ఆ గ్రామ ప్రజలను భయపెట్టేవారు. మీరు గణపతి మండళ్ళలో పాల్గొనేటట్లయితే మిమ్మల్ని కూడా బంధిస్తాము అని. ఈ విధంగా ఆంగ్లేయ పోలీసులు ఆంగ్లేయ ప్రభుత్వం యిబ్బందులను గురిచేసేది. కాని లోకమాన్య తిలక్ ఉద్బోధించేవారు. వారు ఎన్నికష్టాలకు గురిచేసినా మనం మన మార్గంలో ముందుకు పోవలసినదే. ఇలా జనులు క్రమక్రమంగా ధైర్యాన్ని కూడగట్టుకోగలిగారు పెరిగిన ధైర్యంతో జనులందరూ సంఘటితం అవ్వసాగారు. ఈ విధమైన జనసంఘటనములలో కార్యకర్తల సంఖ్య పెరగసాగింది. ఒక దశలో లోకమాన్యతిలక్ భావించారు. ఈ ఆలోచన విజయవంతమయ్యింది.

1897-1898 ప్రాంతానికి చాలా గ్రామాలలో జనులందరూ సంఘటితముగా గణపతి ఉత్సవములను నిర్వహించసాగారు. ఇక 1900 సంవత్సరానికి అది విస్తృత రూపం దాల్చింది. ఇలా 1893 నుండి 1900 వరకు

అంతటా పర్యటించి, ఊరూరు తిరిగి, ప్రసంగాలిచ్చి, జనులందరిలో ధైర్యాన్ని నింపి, ఒక బహుసంఖ్యా కార్యకర్తలు గలిగిన దళాన్ని నిర్మించారు. ఇప్పుడు ఆలోచించండి, మహనీయులు ఎంత దూరదృష్టితో ఆలోచించి పనిచేస్తారో వారు గ్రామగ్రామాలలో మండళ్ళను నిర్మిస్తున్నారు కాని వారి ఆలోచన మాత్రం ఎంతో దూరదృష్టి కలిగినది. ఆయన భావం అన్ని చోట్ల గణపతి మండళ్ళను స్థాపించబడినట్లయితే, వాటి నుంచి కార్యకర్తలు బయలుదేరతారు. ఈ కార్యకర్తలను స్వాతంత్ర్య సమర మహాత్కార్యంలో వినియోగించవచ్చు. కేవలం గణపతి మండళ్ళను స్థాపించి, ఉత్సవాలను చేయించటం వరకే ఆయన ఆలోచన పరిమితం కాలేదు. ఏ గణపతి ఉత్సవమైనా 5 రోజులో 10 రోజులో కొనసాగుతుంది. ఆ తరువాత ఆకార్యకర్తలు ఏమి చేస్తారు. సంఘటితమైన జనులు ఏదో ఒక సత్కార్యంలో నిమగ్నమయ్యే ఉంటారు. అందుకే వారు ఈ విధమైన భవిష్యత్ దృష్టితో ఒక విస్తారమైన కార్యకర్తల సమూహాన్ని తయారు చెయ్యటానికి సంకల్పించారు. అంకితభావంతో పనిచేసే ఆ కార్యకర్తల సమూహం ఏర్పడితే గణపతి ఉత్సవాల అనంతరం వారి సహకారంతో దేశ స్వాతంత్ర్యం కోసం ఒక మహోద్యమాన్ని నిర్వహించవచ్చు. ఇటువంటి దూరదృష్టితో వారు ఈ కార్యాన్ని ప్రారంభించారు.


మీకు తెలుసా వారు ఎప్పుడైతే ఒక సత్యాన్ని గుర్తించారో ఇప్పుడు నా చెంత తగినంత మంది కార్యకర్తలు ఉన్నారు. కావలసిన సంఖ్యలో నవయువకులు ఉన్నారు. వారి మనసులలో ఏ మాత్రం భయం లేదు అని గుర్తించిన తరువాత లోకమాన్య తిలక్ ఇక మనం స్వదేశీ ఉద్యమాన్ని మొదలుపెడదాం అని ప్రకటించారు. అప్పుడు ఆయన ఉద్ఘోషించారు.

స్వదేశీ ఉద్యమం దేశమంతటా కొనసాగుతుంది. తత్ఫలితంగా ఏమి జరిగింది. మీకు తెలుసా **1905లో లార్డ్‌కర్జన్ ఒక ఆంగ్లేయ అధికారి బెంగాల్ ను రెండు భాగాలుగా విభజించారు. అప్పుడు దేశమంతటిలోనూ అత్యంత తీవ్రంగా ఖండించిన వ్యక్తి లోకమాన్య బాలగంగాధరతిలక్ అప్పట్లో**

మనదేశంలో గాంధీజీ ఎక్కడా లేరు. గాంధీజీ దక్షిణాఫ్రికాలో ఉండేవారు. లోకమాన్య తిలక్ ఆంగ్లేయులు తలపెట్టిన ఈ విభజనపై చాల కటువుగా స్పందించారు. మీకు తెలుసా లోకమాన్య తిలక్ ఒక పత్రికను నడిపేవారు దాని పేరు కేసరి. ఆ కేసరి పత్రికలో బెంగాల్ విభజనను తీవ్రముగా ప్రతిఘటిస్తూ సంపాదకీయాన్ని వ్రాశారు లోకమాన్యతిలక్. ఆంగ్లేయ ప్రభుత్వం ఆ పత్రిక ప్రతులన్నింటినీ స్వాధీనం చేసుకున్నది. ఆ పైన ఏరోజు అయితే పత్రిక జనులందరికీ చేరవలసి ఉన్నదో ! అంతకు పూర్వమే ఆ పత్రిక ప్రతులన్నింటినీ కొనుగోలు చేసి, ఒక చోట తగులబెట్టించింది. తిలక్ ప్రతిస్పందన జనులందరికీ చేరకుండా.

ఇక తిలక్ భావించారు ఇప్పుడు ఎట్టి పరిస్థితులలోనూ ఆంగ్లేయ ప్రభుత్వంపై పోరాటం మొదలు పెట్టి తీరవలసినదే. ఇలా ఆలోచించి వివిధ ప్రదేశాల్లో స్థాపించిన గణపతి మండళ్ళకు తాము లేఖవ్రాసి పంపించారు. ఆ లేఖను అక్కడ గ్రామప్రజలందరికీ వినిపించమని కార్యకర్తలకు చెప్పారు. ఇలా గ్రామప్రజలందరూ ఒక చోటకు చేరేవారు. వారు పంపిన సందేశం అక్కడ చదివి వినిపించబడేది. అది విన్న జనులలో ఆవేశం పెల్లుబికేది. లోకమాన్య తిలక్ ఆ లేఖలలో వ్రాసేవారు. ఆంగ్లేయుల అరాచకం ఇప్పుడు ఏ స్థాయిలో పెరిగింది అంటే వారు మన బెంగాల్‌ను విభజించే స్థాయికి చేరింది. ఇలా ఆ లేఖల ద్వారా ఎన్నో వాస్తవాలను తెలిపేవారు.

నిజానికి ఈ ఈస్టిండియా కంపెనీ ఈ ఆంగ్లేయులు మనదేశానికి వచ్చినది వ్యాపారనిమిత్తంగా, కాని మనవాళ్ళ పొరపాటువలన, వారే మనకు ప్రభువులయినారు. మన ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అలా మనదేశాన్ని తమ సామ్రాజ్యంగా ప్రకటించుకున్నారు. ఇక వారిశక్తి ఎంత అడ్డులేకుండా పోయినదంటే వారు మన బెంగాల్‌ను విభజించటానికి సాహసించారు. ఈ రకమైన తీవ్ర ప్రతిస్పందనను లోకమాన్య బాలగంగాధర తిలక్ వ్యక్తం చేసిన కాలంలో ఆయనకు ఇద్దరు గొప్ప మిత్రులు ఉండేవారు. వారిలో ఒకరు పంజాబ్‌కు చెందిన లాలాలజపతిరాయ్‌కాగా మరొకరు బెంగాల్‌కు చెందిన బిపిన్ చంద్రపాల్ లోకమాన్యతిలక్ తమ ప్రాంతంలో చేసిన ప్రతిఘటననే పంజాబ్‌లో



లాలాలజపతిరాయ్ బాలగంగాధరతిలక్ బిపిన్ చంద్రపాల్

లాలాలజపతిరాయ్, బెంగాల్‌లో బిపిన్‌చంద్రపాల్ కూడాఅంతే తీవ్రతగా వ్యక్తం చేశారు. అది చూసి జనులందరూ వారి వద్దకు వచ్చి తమ కర్తవ్యాన్ని బోధించమని అడిగేవారు.

ఒకసారి నవయువకులందరూ లోకమాన్య తిలక్‌ను ఆశ్రయించి ఆంగ్లేయుల ఈ దుశ్చర్యకు మనమెలా బదులియ్యాలో తెలియజెప్పమని అడిగారు. దానికి వారిచ్చిన సమాధానం ఇప్పుడు మన ముందున్న పరిష్కారం ఒకే ఒక్కటి సంపూర్ణ స్వాతంత్ర్యం గురించి పోరాడండి ఆంగ్లేయులను పారద్రోలండి. ఇకపై ఒక్క నిమిషం కూడా ఆంగ్లేయులను మనదేశంలో సహించే పరిస్థితి ఉండకూడదు. ఎందుకంటే వారి అరాచకాలు మితిమిరీ పోయాయి. ఇలా వారు స్వాతంత్ర్యాన్ని గురించి ఉద్ఘాటించారు. నేడు మనం వింటూ ఉంటాం. స్వాతంత్ర్యమే నా జన్మహక్కు అన్న నినాదాన్ని వారు అలా నినదించటం తోటే అదే నినాదంతో జనులందరూ వారిని అనుసరించటం మొదలు పెట్టారు.

మరొక సందర్భంలో కొందరు నవయువకులు విద్యార్థులు వారితో సమావేశమై వారిని అడిగారు. మనకు స్వాతంత్ర్యం ఎలా వస్తుంది అని. దానికి వారన్నారు మనకు **స్వాతంత్ర్యం రావాలంటే మనదేశంలో ముందుగా స్వదేశీయత రావాలి.** లోకమాన్య తిలక్ ప్రకటించిన అత్యంత ప్రధానమైన విషయాన్ని నేడు కూడా గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది. ఆయన అన్నారు **స్వదేశీయతరానంతవరకూ స్వాతంత్ర్యం రాదు** అని. పూనాలో జరిగిన ఒక పెద్ద బహిరంగ సభలో వారన్నారు. స్వదేశీయత మరియూ స్వాతంత్ర్యం ఒకే నాణానికి రెండువైపులు స్వదేశీయత వస్తే స్వాతంత్ర్యం తప్పకుండా వస్తుంది. స్వదేశీయత రాకుంటే స్వాతంత్ర్యం రాదు. వారు మరొక విషయం కూడా చెబుతూ ఉండేవారు. మనకు స్వాతంత్ర్యం వస్తే స్వదేశీయత మరింత పెరుగుతుంది. ఇలా వారు మొదట్లో గణపతి ఉత్సవాల కోసం ఏ మండళ్ళను స్థాపించారో. ఆ మండళ్ళలోని నవయువకులందరి తోనూ వారు అన్నారు. ఇక స్వదేశీ ఉద్యమాన్ని కొనసాగించండి అని. ఇలా వారందరూ 1905 లో స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతంగా చేపట్టారు.

లోకమాన్య తిలక్ మహాశయుని దూరదృష్టి ఎలాంటిదో చూడండి. 1893లో గణపతి మండళ్ళను స్థాపించడం ప్రారంభించారు. 1905లో స్వదేశీ ఉద్యమాన్ని మొదలు పెట్టారు. అయితే 1893 నుండి 1905 వరకు అంటే దాదాపు 12 సంవత్సరాలు పూర్వమే ఈ విషయాన్ని ఎలా చెయ్యాలో ప్రణాళిక చేసుకున్నారు. 6 నెలల తర్వాత ఏం చెయ్యాలో అనేది మనం ఆలోచించ లేకపోతాం. వారు 12 సంవత్సరాల ముందే ప్రణాళికను సిద్ధం చేసుకొని, నేనే ఎలా గ్రామ గ్రామానికి వెళ్ళాలి. ఎలా జనులను సంఘటితం చెయ్యాలి. ఆపై వారిచే ఎటువంటి మహత్కార్యాలను చేయించాలి అని. ఆ ప్రణాళిక ప్రకారం 1905లో స్వదేశీయతకు సంబంధించి నినదించారు. దానితో నవయువకులందరూ ఈ ఉద్యమాన్ని విస్తృతంగా నడిపారు.

లోకమాన్య తిలక్ వారికి స్ఫూర్తినిచ్చి వారితో ఇలా ఉద్బోధించారు. మీరందరూ గ్రామ గ్రామానికి వెళ్ళండి. జనులందరితో ఆంగ్లేయుల వస్త్రాలను బహిష్కరించండి అని చెప్పండి. ఆంగ్లేయుల వస్తువులను బహిష్కరించవలసినదిగా

ప్రేరేపించండి. ఇక పై వాటిని కొనుగోలు చెయ్యవద్దని చెప్పండి. ఈస్టిండియాకంపెనీ తయారు చేసే ఉత్పత్తులను కొనుగోలు చెయ్యవద్దని చెప్పండి. అలాగే ఇతర ఆంగ్లేయుల కంపెనీల వస్తువులను కూడా ఏమాత్రం కొనవద్దని చెప్పండి. ఇలా గణపతి ఉత్సవాలను వైభవోపేతంగా నడిపిన నవయువకులే గణపతి మండళ్ళ పేరుతో సంఘటితమైన నవయువకులే గ్రామ గ్రామానికీ వెళ్ళి స్వదేశీ ఉద్యమాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. క్రమక్రమంగా ఈ ఉద్యమం వ్యాపించసాగింది.

ఒకసారి లోకమాన్య తిలక్ దేశప్రజలందరినీ ఉద్దేశించి అన్నారు. ఇకపై మనం చెక్కెర తినకూడదు. ఎందుకంటే అప్పట్లో చక్కెర ఇంగ్లాండులో తయారయ్యి వస్తూ ఉండేది. అందుకే వారన్నారు. ఆంగ్లేయుల ఉత్పత్తులైన వస్త్రాలను కొనుగోలు చెయ్యము. వారి వస్తువులనూ ఉపయోగించమూ. అదే క్రమంలో వారు తయారు చేసిన చక్కెరను కూడా మనము ఉపయోగించము. ఈ పిలుపును మీరు ఊహించగలరా అప్పట్లో లక్షలమంది ఇంగ్లండులో తయారయ్యి వచ్చే చక్కెరను తినడం మానివేశారు. చక్కెర లేకపోయినా ఏదైనా తింటాం కానీ ఆంగ్లేయుల చక్కెరను మాత్రం తినం. చివరికి మిఠాయిలు తయారుచేసేవారు కూడా మిఠాయిలు తయారుచేయడం మానివేశారు. కానీ ఆంగ్లేయుల చక్కెరను మాత్రం ఉపయోగించ లేదు. వారు తమ దుకాణాలను కూడా మూసివేసుకున్నారు గానీ చెక్కెరను మాత్రం ఉపయోగించలేదు. మనదేశంలో చక్కెర తయారుకానంతవరకు మేము మిఠాయిలను తయారు చేయటం లేదు ఒక వేళ మిఠాయిలను తయారుచేసినా దానిని మనదేశంలో తయారయ్యే వాటితోటే చేస్తాం అన్నారు.

అప్పట్లో మనదేశంలో బెల్లం తయారవుతూ ఉండేది. (కండ చక్కెర) పటికబెల్లం తయారవుతూ ఉండేది. వీటిలో మిఠాయిలు చెయ్యటం మొదలు పెట్టారు. బెల్లంతో తయారయిన కొన్ని మిఠాయిలు కొత్తల్లో జనులకు రుచించేవి కావు. అయినా వారు దీనినే తింటాము అనేవారు. ఎందుకంటే ఇది పూర్తిగా స్వదేశీయమైనది అని భావించేవారు. ఇలా స్వదేశీ ఉద్యమం గ్రామగ్రామానికీ పాకింది, ఇలాంటి విషయం మరొకటి తెలుసుకుందాం. అప్పట్లో గడ్డం గీసుకోవటానికి ఉపయోగించే బ్లేడ్, ఇంగ్లాండ్‌లో తయారుకాబడి భారతదేశంలో

అమ్మబడేది. లోకమాన్యతిలక్ గారి పిలుపును అనుసరించి ఇంగ్లాండ్‌లో తయారయ్యే ఏ వస్తువు మనం కొనకూడదు, మరి మనదేశంలో బ్లేడ్ తయారీ కంపెనీ ఒక్కటి కూడాలేదు. ఆ పరిస్థితిలో గడ్డం గీసుకుని బ్రతికే వేలాది మంది వారి దుకాణాలను కూడా మూసివేసుకోవటానికి ఇష్టపడ్డారు కానీ, ఆంగ్లేయుల బ్లేడును మాత్రం ఉపయోగించలేదు. మనమిప్పటి వరకూ చేస్తున్న పనికి బదులు మరేదైనా పనిని చేసుకుందాం అని వారు భావించారు.

అయితే వారన్నారు మరొక పనిని వెదకటం కాదు ఈ బ్లేడ్ స్థానంలో మనము మరేదైనా ప్రత్యామ్నాయాన్ని సాధించగలిగితే దానితో మన పనినే కొనసాగించవచ్చు అని. దానితో వారు అప్పట్లో స్థానికముగా ఉపయోగించే పరికరాలను ఉపయోగించి తమ పనిని కొనసాగించేవారు. అలా చేయడం వలన కొద్దిగా ఇబ్బంది పడవలసి వచ్చేది. ఒక్కోసారి చర్మంతెగి గాయమయ్యేది. అయినా జనులు ఆనందంగా దానిని భరించేవారే గానీ ఆంగ్లేయుల బ్లేడు జోలికి వెళ్ళేవారు కాదు, వస్త్రాల జోలికి వెళ్ళేవారు కాదు. సామూహికంగా వాటిని సేకరించి తగులబెడుతూ ఉండేవారు.

అప్పట్లో మనదేశానికి ఆంగ్లేయుల సబ్బులు కూడా వచ్చేవి. వాటిని కూడా ఉపయోగించటం మానివేశారు. అంతేకాదు ఆంగ్లేయుల ఉప్పుకూడా మనదేశానికి వస్తూ ఉండేది. **గాంధీజీ ఉప్పు సత్యాగ్రహాన్ని 1930లో నిర్వహించారు. అంతకు పూర్వవే స్వదేశీ ఉద్యమంలో భాగంగా ఉప్పును బహిష్కరించవలసినదని పిలుపునిచ్చారు లోకమాన్యతిలక్** కనుక మనం ఆంగ్లేయుల ఉప్పును కూడా తీసుకోకూడదు. భారతీయులు తయారు చేసిన ఉప్పునే మనం మన ఇళ్ళలో వాడాలి అని తెలియజెప్పారు. ఇలా ప్రతిగ్రామం ప్రతివీధి, ప్రతీ నగరం, స్వదేశీ ఉద్యమంతో నినదించింది. నాటి స్వదేశీ ఉద్యమానికి ఏకైక నాయకుడు లోకమాన్య తిలక్. వారెప్పుడూ ఒక మాట అంటూ ఉండేవారు నేటి విద్యార్థులే ఎదిగిన తరువాత ఈ స్వదేశీ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ప్రచారం చేస్తారు. ఒక దశలో వారు స్వదేశీ ఉద్యమంలో నిమగ్నం కావటానికి గాను స్కూళ్ళను కాలేజీలను వదిలిపెట్టమని కూడా పిలుపునిచ్చారు. వారు అంటూ ఉండేవారు. **మనదేశం బానిసత్వంలో మ్రగ్గుతూ ఉంటే మనకు స్వాతంత్ర్యమే**

లేకపోతే ఇక ఎందుకు ఈ చదువులు వారిచ్చిన ఈ పిలుపును అనుసరించి, ఎందరో విద్యార్థులు తమ పాఠశాలలను విడిచిపెట్టి స్వదేశీ ఉద్యమంలో పాలుపంచుకున్నారు. ఇలా లక్షల మంది స్వదేశీ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఆ స్వదేశీ ఉద్యమం మహారాష్ట్రలో కొనసాగింది, పంజాబ్‌లో కొనసాగింది, బెంగాల్‌లో కొనసాగింది, ఉత్తర భారతమంతటా విస్తరించింది. ఊరూర ఆంగ్లేయుల వస్త్రాలు నిప్పు అంటించబడ్డాయి. జనులు సూట్ తొడుక్కోవడం మాన్పించ బడింది టైకట్టుకోవడం మాన్పించబడింది.

అప్పట్లో కొందరు భారతీయులు ఆంగ్లేయుల పద్ధతులను అనురించడం గౌరవంగా భావించేవారు. అటువంటి వారి ఇళ్ళవద్ద సత్యాగ్రహాలు జరిగేవి. ధర్నాలు ప్రదర్శనలు జరిగేవి. పలుమార్లు తిలక్ మహాశయులు విద్యార్థులను వెంట తీసుకుని ఆంగ్లేయుల ఉత్పత్తులను అమ్మే వారి దుకాణాల ముందు ధర్నా నిర్వహించేవారు.

ఈ విషయంలో వారు విద్యార్థులకు ఇచ్చిన శిక్షణ వేనోళ్ళ కొనియాడతగినది. మనదేశంలో జరిగిన స్వదేశీ ఉద్యమం ఎంతో మహోన్నతమైనది ఒకసారి లోకమాన్య తిలక్ ఇంకా కొందరు విద్యార్థులు కలసి ఆంగ్లేయుల ఉత్పత్తులను అమ్మే ఒక దుకాణం ముందు ప్రదర్శన నిర్వహిస్తూ ఉన్నారు. అక్కడికి వచ్చే ప్రతి వినియోగదారుడిని అక్కడ ఉన్న విద్యార్థులు ఈ దుకాణంలోకి వెళ్ళవద్దు అని సూచించేవారు. ఎందుకు వెళ్ళకూడదు అని వారడిగితే ఇందులో ఆంగ్లేయుల సామాన్లు అమ్ముతున్నారు కనుక అని అనేవారు, అవి కొనడం వలన ఏమిటి నష్టం అని ప్రశ్నిస్తే వారు వివరించేవారు అలా చేయడం వలన మన ధనం నేరుగా ఇంగ్లాండ్‌కు చేరుకుంటుంది. ఒక ప్రక్క మనం మన దేశంలో పేదవారం అయిపోతూ ఉంటాం. మన డబ్బుతో ఆంగ్లేయులు ధనికులు అయిపోతూ ఉంటారు. మనదేశంలోని ఉత్పత్తులు అమ్ముడు పోకపోవడం వలన మన దగ్గర కర్మాగారాలు మూతబడతాయి. దానితో మన కార్మికులు, శ్రామికులు, ఉపాధిలేని వారు అవుతారు. ఇలా లోకమాన్య తిలక్ మహాశయునితో కలసి విద్యార్థులు, వచ్చిన వారందరితో వివరించడం వలన వారిలో చాలామంది సత్యాన్ని గ్రహించి తిరిగి వెళ్ళిపోయేవారు.

కానీ ఒకసారి ఒక వ్యక్తి ఎన్ని చెప్పినా నేను ఈ కొట్లో వస్తువులు కొనే తీరు తాను అని భీష్మించుకు కూర్చున్నాడు. అప్పుడు విద్యార్థులు తనని దుకాణంలోకి అనుమతించారు. తానులోనికి వెళ్ళి వస్తువులను కొనుగోలు చేసి తిరిగివచ్చిన తరువాత అప్పుడు విద్యార్థులు అడిగారు. చెప్పండి ఎంతకి కొన్నావు ఈ వస్తువులను అని. ఇంతకు కొన్నాను అని బదులిచ్చాడు. వెంటనే వారు ఆడబ్బుని వారి చేతిలో వుంచి అతని చేతిలోనుంచి ఆవస్తువులను తీసుకుని అతని కళ్ళముందే తగులబెట్టారు. అప్పుడు ఆ వ్యక్తి ఉద్యమం పట్లవారికున్న నిబద్ధతను చూసి ఆశ్చర్యపోయాడు. మొదట తను అనుకున్నాడు. ఈ వస్తువులను తీసుకుని వారు వాడుకుంటారేమో అని, కానీ వారు ఆ వస్తువులను దగ్ధంచేశారు. ఈ రకంగా లోకమాన్యతిలక్ ఉద్బోధనలతో ప్రేరితులైన విద్యార్థులు ఎందరో స్వరాజ్య మహోద్యమంలో పాల్గొన్నారు.

మరొకసారి కొందరు యువకులు ఒక దుకాణం ముందు సత్యాగ్రహం చేస్తున్నారు. వారు ఆ దుకాణదారునితో చెప్పారు. ఆంగ్లేయుల ఉత్పత్తులను అమ్మే నీ ఈ దుకాణాన్ని మూసి వెయ్యి మేము ఎలాగూ నీ వద్దకు కొనుగోలుదారులను రానివ్వము. ఇలా చెప్పి వారు వచ్చిన కొనుగోలుదారులందరికీ ఈ విదేశీ ఉత్పత్తులను ఈ ఈస్టిండియా కంపెనీ ఉత్పత్తులను మనం కొనకూడదు అని నచ్చచెబుతూ ఉన్నారు. అప్పుడు కూడా ఇద్దరు ముగ్గురు కొనుగోలుదారులు మాత్రం బలవంతముగా ఆ దుకాణంలోకి చొచ్చుకుని వచ్చారు. ఎంత వారించినా వినకుండా, అయితే వారూ వస్తువులను కొని బయటకు వచ్చేసరికి ఆయనకు అందరూ ఆ దుకాణం బయట దారికి అడ్డుగా పడుకున్నారు. వారితో ఇలా అన్నారు. చూడండి మేము ఎంతగా వివరించినా మీరు మా మాట వినకుండా ఈ విదేశీ ఉత్పత్తులను కొన్నారు. గనుక మీరు ఇక్కడ నుండి వెళ్ళాలనుకుంటే మా శరీరాలమీద అడుగుల వేస్తూ నడచివెళ్ళండి. ఉద్యమం పట్ల వారి నిష్ఠను చూసి వారు బెదిరిపోయారు. తిరిగి లోపలికి వెళ్ళి తీసుకున్న వస్తువులన్నీ తిరిగి ఇచ్చేశారు. వారు అలా తిరిగి ఇచ్చి బయటకు రావడంతోటే ఆ యువకులే వారిని ఎంతగానో గౌరవించి మామాటను అంగీకరించి విదేశీ వస్తువులు కొననందుకు

ధన్యవాదములు. ఇకపై నీవు కూడా నీవు వెళ్ళినచోట అంతటా స్వదేశీయతను చాటి చెప్పు అని చెప్పి పంపించారు. ఆ తరువాతి కాలంలో వారు కూడా వీరి మండలిలో భాగస్వాములుగా అయ్యారు. ఈ విధమైన ప్రదర్శనలు మనదేశంలో జరిగాయి. దీని పరిణామం ఏమి జరిగింది.

భారతదేశచరిత్రలో మొట్టమొదటిసారిగా 1905లో బెంగాల్ విభజన చేసిన తరువాత ఈ ఉద్యమ ప్రభావానికి తలవంచి అదే ఆంగ్లేయులు 1911 లో బెంగాల్ విభజనను వెనుకకు తీసుకున్నారు. **ఆంగ్లేయ ప్రభుత్వం మొట్టమొదటిసారిగా ఓటమిని చవి చూసిన ఈ సంఘటన స్వదేశీ ఉద్యమం శక్తివల్లనే సాధ్యపడింది.** అంతకుముందు ఆంగ్లేయులు తీసుకున్న ఏ నిర్ణయంలోనూ వారు ఈ రకమైన ఓటమిని చవిచూడలేదు. వారు ఏవి నిర్ణయిస్తే వాటిని అమలుచేస్తూ ఉండేవారు. దాని కోసం ఎంతటి హింసకైనా, ఎంతటి హత్యాచారానికైనా, అరాచకత్వానికైనా వెనుకాడేవారుకాదు. కానీ మొట్టమొదటిసారి 1905 లో వారు తీసుకున్న ఈ బెంగాల్ విభజనని ఉధృతమైన ఈ స్వదేశీ ఉద్యమం కారణంగా ప్రతి ఊరిలోనూ చైతన్యవంతులైన ఈ జనులు మండళ్ళవలన సంఘటితమై సాగించిన ఈ పోరాటం వల్ల **1911 లో ఆంగ్లేయ ప్రభుత్వం మన స్వదేశీ ఉద్యమం ముందు మోకరిల్లింది.** ఇంతకూ మీకు కావలసినది ఏమిటి అని ఈ ఆంగ్లేయ ప్రభుత్వం అడగటంతోటే బెంగాల్‌విభజనను రద్దుచేయాలి అని వారు అన్నారు. దానితో ఆంగ్లేయుల ప్రభుత్వం బెంగాల్ విభజనను రద్దు చేసింది.


అనంతరం లోకమాన్య తిలక్ అన్నారు మన శక్తి ఎంత సమున్నతమైనదో చూడండి. ఏదైనా పనిని చెయ్యగా విజయం లభిస్తే ఇక మన ఉత్సాహం ఎంతో పెరుగుతుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కనుక ఇదే స్వదేశీ ఉద్యమం మనకు స్వాతంత్ర్యం తెచ్చి పెడుతుంది. అందుకే దీనిని ఆపకుండా ఇలాగే కొనసాగించాలి. కాబట్టి 1911లో ఆంగ్లేయ ప్రభుత్వం అయితే బెంగాల్ విభజనను వెనక్కు తీసుకున్నది కానీ గణపతి ఉత్సవాళ్ళను నడిపే మండళ్ళు మాత్రం తమ స్వదేశీ ఉద్యమాన్ని ఆపలేదు. దీనిని మరింత ఉధృతంగా ముందుకు కొనసాగించాలనే అనుకున్నారు. ఎందుకంటే **ఆంగ్లేయ ప్రభుత్వం భయపడేది**

కేవలం స్వదేశీ ఉద్యమానికే అనే నిజం మాకు తెలిసి వచ్చింది. ఇలా 1911 తరువాత ఉద్యమం మరింత తీవ్రరూపం దాల్చింది. ఎందుకంటే ఫలితం లభించినపుడు ఆత్మవిశ్వాసం పెరిగినపుడు ఉత్సాహం రెండింతలు అవుతుంది. రెట్టించిన ఉత్సాహంతో జనులు స్వదేశీ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగించడం మొదలు పెట్టారు.

అదే సమయంలో లోకమాన్య తిలక్ ఆరోగ్యం కొద్దిగా క్షీణించింది. ఊరూరా తిరగడం రోజుకు నాలుగు సార్లు చొప్పున ప్రసంగించడం పైగా అప్పట్లో ఈ మోటారు వాహనాలు ఉండేవికాదు. ఎండ్లబండి పై గానీ సైకిల్‌పై గానీ ప్రయాణించవలసి వచ్చేది. ఎక్కువసార్లు అయితే కాలినడకనే వెళ్ళవలసి వచ్చేది. ఇలాంటి క్రమంలో వారి శరీరం అనారోగ్యానికి గురయింది. ఆ పైన వార్ధక్యం కూడా ప్రభావాన్ని చూపించింది. అటువంటిపరిస్థితులలో కూడా వారు తమ కార్యాన్ని నిరాటంకంగా కొనసాగించారు. 1914-1915 ప్రాంతంలో వారికి గాంధీజీ గురించి వారు భారతదేశానికి తిరిగి వస్తున్న విషయం తెలిసింది. ఈ వ్యక్తి భారతదేశానికి వస్తే ఈ కార్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళవచ్చు అని భావించారు. అందుకే 1915లో వారు గాంధీజీని కలిసినపుడు ఇదే విషయాన్ని చెప్పారు. నేను నాటిన ఈ మొక్కవంటి స్వదేశీ ఉద్యమాన్ని మహావృక్షంలా చేయవలసిన బాధ్యత మీదే అన్నారు. నా శరీరం చివరి దశలో ఉంది. ఇంతకు మించి చేసే స్థితిలో లేను నా శరీరం రోగగ్రస్తం, అవుతూ ఉంది అన్నారు. అప్పటికి ఆయనకు ఉబ్బసం వ్యాధి బాధపెట్టసాగింది. అందుకే వారు అన్నారు. ఇప్పుడు ప్రతిచోటికీ వెళ్ళి ఈ విషయమై ప్రసంగించే స్థితిలో నేను లేను. ఇక నుంచి ఈ పనిని నీవు చేయాలి అన్నారు. ఇలా గాంధీజీ ఆ బాధ్యతను స్వీకరించారు.

గాంధీజీ ఆ ఉద్యమానికి అంతకు మునుపులేని మరో అంశాన్ని జోడించారు. మనము ఆంగ్లేయుల వస్త్రాలను ధరించము. వాటిని నిస్సందేహంగా దగ్ధం చేద్దాం. కానీ దానితో పాటు మన వస్త్రాలను మనమే చేసుకుందాము. ఇలా వారు ఖాదీని గురించి ప్రస్తావించడం మొదలుపెట్టారు. అప్పటివరకూ మనదేశంలో ఖాదీ తయారయ్యేది కాదు. ఖాదీ అంటే ఎలా ఉంటుందో కూడా అప్పటివారికి

తెలియదు. రాట్నాన్ని మాత్రం ఉపయోగిస్తూ ఉండేవారు. అయితే రాట్నాన్ని ఉపయోగించి ధరించే వస్త్రాలను తయారుచేసేవారు కాదు. ఈ రాట్నాన్ని ఉపయోగించి తివాచీలు వంటివి తయారుచేసుకునేవారు. దుప్పట్లు మొదలైన లావుపాటి వాటినే తయారుచేసేవారు. కానీ రాట్నాన్ని ఉపయోగించి మనం తొడుక్కునే వస్త్రాలను తయారు చెయ్యడం అప్పటివరకూ ప్రాచుర్యం లేదు. గాంధీజీ అన్నారు ఆంగ్లేయులు ధరించే వస్త్రాలను మనం ధరించము. చాలామంచిది. మనం స్వదేశీ వస్త్రాలను మాత్రం ధరిద్దాం. ఆ వస్త్రాలను మనం స్వయంగా తయారు చేసుకుందాం. కాబట్టి రాట్నం తిప్పండి వస్త్రం తయారు చెయ్యండి. ఆ బట్టలనే ధరించండి. ఇలా ఈ రాట్నం యొక్క అంశాన్ని గాంధీజీ అదనంగా జోడించారు.



లోకమాన్య తిలక్ గణపతి మండళ్ళ సభ్యులను పరిచయం చేసి వీరి సహాయంతో ఈ స్వదేశీ ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకువెళ్ళాలి అని చెప్పినపుడు గాంధీ ఆ కార్యకర్తలకు మరొక సూచనను ఇచ్చారు. రాట్నం తిప్పి వస్త్రాలు చెయ్యడం గుర్తుంచుకోండి. ఖద్దరు బట్టలు తయారు చెయ్యడం నేర్చుకోండి. అప్పట్లో ఎంతో మంది గాంధీజీని అపహాస్యం చేస్తూ ఉండేవారు. బాపూ ఈ రాట్నం తిప్పినంత మాత్రాన స్వాతంత్ర్యం వస్తుందా అని. బాపూజీ అనేవారు ఒక్కసారి త్రిప్పి చూడండి.

స్వాతంత్ర్యం వస్తుందో రాదో మీకు తెలుస్తుంది. ఇలా ఆ కార్యకర్తలందరు రాట్నం తప్పి ఖద్దరు వస్త్రాలు చెయ్యడం మొదలు పెట్టారు. గాంధీజీ ఆ కార్యకర్తల సహకారంతోటే ఇంటింటా రాట్నం ఉడికే ఉద్యమాన్ని విస్తరింపజేశారు. ఇలా ఖద్దరు వస్త్రం తయారవ్వడం మొదలయ్యింది. దానితో ఇంగ్లండ్ ఉత్పత్తుల అమ్మకం తగ్గిపోయింది. మరోవైపు మనదేశంలో ఖాదీ తయారవ్వడం మొదలయ్యింది. ఆ పైన గాంధీజీ ప్రతి ఊరిలోనూ చిన్న చిన్న ఉత్పత్తులను మనమే తయారు చేసుకుందాం అని ఉద్బోధించారు. దానితో వస్తువుల ఉత్పత్తి మొదలయ్యింది. వస్త్రముల ఉత్పత్తి మొదలయ్యింది. ఈ ఉత్పాదక క్రమక్రమంగా పెరిగింది. అంతటా విస్తరించసాగింది. తత్ఫలితంగా ఆంగ్లేయులకు అత్యధికంగా నష్టం వాటిల్లింది. వారికి వచ్చే లాభాలు ఆగిపోయాయి.. వారు ఇక్కడ ఏ లాభాలు గడించేవారో లంకషైర్లో తయారయ్యి వచ్చే వస్త్రాలు మాంచస్టర్లో తయారయ్యి వచ్చే వస్త్రాలు లివర్ పూల్లో తయారయి వచ్చే వస్త్రాలు ఇక్కడ అమ్మకాలకు నోచుకోలేక పోయాయి. ఆపైన ఈస్టిండియా కంపెనీ ఉత్పత్తులు కూడా ఇక్కడ అమ్ముడుపోవటం ఆగిపోయింది. క్రమక్రమంగా ఆంగ్లేయుల వ్యాపారం ఇక్కడ అస్థవ్యస్థం కాసాగింది. దానితో వారికి ఎంతో నష్టం వాటిల్లింది. ఒక ప్రక్క ఖర్చులు పెరిగాయి. ఆదాయం సన్నగిల్లింది. ఇక చివరికి ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్ళవలసినదే అని నిర్ణయించుకున్నారు.

ఆ పైన 1930లో గాంధీజీ ఉప్పుసత్యాగ్రహం చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో లక్షల మంది భారతీయులు జైళ్ళకు వెళ్లారు. ఇక ఆంగ్లేయుల పరిస్థితి ఎలా తయారయ్యిందంటే జనులను బంధించటానికి జైళ్ళలో ఖాళీ లేకుండా పోయింది. జైళ్ళు నిండిపోయాయి. ప్రజలందరూ జైళ్ళకు వెళ్ళటానికి ఆనందించేవారు. ఒకప్పుడు 1893లో ఆంగ్లేయ ప్రభుత్వం అంటేనే భయపడేవారు జనులు. ఒక క్రిందిస్థాయి పోలీసు కూడా ఊరిలో అడుగు పెట్టారంటే అందరూ భయకంపితులై తలుపులు మూసుకు కూర్చునేవారు. అటువంటిది 1930 నాటికి ఎటువంటి పరిస్థితి వచ్చినది అంటే జనులందరూ ధైర్యంగా, ఆనందంగా జైళ్ళకు వెళ్ళటానికి సిద్ధపడేవారు. మీ దగ్గర ఎన్ని జైళ్ళున్నాయో చూద్దాం. బంధించండి

కావాలంటే, అని ముందుకు వచ్చే వారు. జైళ్ళ సంఖ్య తక్కువగా ఉండేది. ఆ జైళ్ళలోఉండటానికి తక్కువమందికి మాత్రమే అవకాశం ఉండేది. లక్షల మంది వస్తూ ఉండేసరికి ఆంగ్లేయ ప్రభుత్వానికి పెద్ద సమస్య వచ్చి పడింది. వారు ఆలోచించసాగారు. మొదట్లో మనమే వాళ్ళను బెదిరించి జైళ్ళలో పెడతాం అని అనేవాళ్ళం. ఇప్పుడు వారి మనసుల్లో జైలు అంటే భయమే లేకుండా పోయేది. స్త్రీలు కూడా జైళ్ళకు వెళ్ళటానికి సిద్ధం పిల్లలూ జైళ్ళకు వెళ్ళటానికి సిద్ధం, అనేవాళ్ళు. ఈ పరిణామంతో ఆంగ్లేయ ప్రభుత్వం చతికల పడింది. వారు గుర్తించారు. ఇప్పుడు వీరికి జైళ్ళంటే భయం లేదు. లాఠీలంటే భయం లేదు. ఒక ప్రక్క తూటాల వర్షం కురిపిస్తున్నా లక్షల మంది ప్రదర్శనలకై రహదారి పైకి వచ్చేవారు. ఇకభారతదేశాన్ని వదిలి పెట్టక తప్పదు అనే ఆలోచనకు వారు వచ్చారు.

అనంతరం 1937లో భారతదేశాన్ని వదిలిపెట్టాలని ఆంగ్లేయులు తమపార్లమెంటులో తీర్మానించుకున్నారు. ఇక వీరు ఇక్కడ ఎక్కువ కాలం ఉండలేరు అని నిర్ణయించుకున్నారు. దానికి తోడు విధివశాత్తు 1939లో రెండవ ప్రపంచ యుద్ధంలో ఇంగ్లాండుకు దారుణమైన దెబ్బతగిలింది. తీవ్రనష్టం వాటిల్లింది. ఇక వారికి భారతదేశం మోయలేని భారంగా తోచింది చివరికి 1945లో వారు మేము భారతదేశాన్ని వదిలిపెడతాము అని ప్రకటించారు. ఆపైన 1947లో భారతదేశాన్ని వదిలిపెట్టారు. మనం స్వతంత్రులం అయ్యాము, ఇలా **మనకు స్వాతంత్ర్యం లభించడంలో స్వదేశీ ఉద్యమం ప్రధాన పాత్ర పోషించింది. ఆ స్వదేశీ ఉద్యమం విస్తరించడంలో ఈ వినాయకచవితి ఉత్సవాలు ఎంతో ముఖ్యమైన పాత్రను పోషించాయి.** మనం ప్రతిఏటా సామూహికంగా జరుపుకునే ఈ వినాయకచవితి ఉత్సవాలు ఎంత పవిత్రమైనవో మనకు తెలియడం కోసమే ఈ వృత్తాంతాన్ని ఇక్కడ ఉంచాము.

చాలామందికి ఈ వైశిష్ట్యం తెలియదు. ఏదో పేరుకు వినాయక విగ్రహాన్ని పెడతారు. పూజలు చేసేస్తారు. కొందరు పాటలు పాడుతారు. అర్థం పర్థం లేని ఆర్కెస్ట్రాలను ఏర్పాటు చేస్తారు. అందులో ఎంతో అసంబద్ధములైన

అర్థరహితములైన పాటలను పాడించుకుంటారు. మీరందరికీ ఈ వినాయచవితి ఉత్సవాలు ఎందుకు మొదలయ్యాయో ఆ ఉత్సవాల వెనుక ఉన్న మహోద్దేశ్యం ఏమిటో ఈ ఉత్సవాలకు ఆధారమైనపవిత్ర సంకల్పం ఏమిటో తెలియనే తెలియదు.

ఈ మధ్య వినాయకచవితి ఉత్సవాల పేరుతో మరిన్ని వికృతులు చోటు చేసుకుంటున్నాయి. వినాయకుని పేరుతో ఎంతో ధనం దుర్వినియోగం చేయబడుతూ ఉంది. కొన్ని చోట్ల ఈ గణపతి మండళ్ళకు చెందిన సభ్యులు బలవంతంగా చందాలు వసూళ్ళు చేసి మద్యాన్ని మాదక ద్రవ్యాల్ని కూడా సేవిస్తూ వున్నారు. ఆ డబ్బుతో జూదం కూడా ఆడుతూ వుంటారు. అస్తవ్యస్థములైన సినిమాలను ప్రదర్శిస్తూ ఉంటారు. ఇలా ప్రవేశించిన వికృతులు, ఇదే విధంగా కొనసాగించేటట్లయితే ఆ లోకమాన్యుని ఆత్మ ఎంతగానో ఆక్రోశిస్తుంది అని మాకు అనిపిస్తుంది. ఆయన ఏ పవిత్ర ఉద్దేశ్యంతో ఈ గణపతి ఉత్సవాలను ప్రారంభించారో ఆ పవిత్ర లక్ష్యాన్ని విస్మరించి మనం పదభ్రష్టులమైతే ఆ పరిణామం ఆయన ఆత్మను ఖచ్చితంగా.తీవ్రమైన వేదనకు గురిచేస్తుంది.

మన భారతదేశ చరిత్రలోని ఈ వాస్తవాలను ఇలా మీ ముందుంచటానికి కారణం మీరు వినాయకచవితి ఉత్సవాలను సామూహికముగా నిర్వహించేటట్లయితే నాడు లోకమాన్య తిలక్ ఏ ఉద్దేశ్యంతో ఈ ఉత్సవాలను ప్రారంభించారో, అదే ఉద్దేశ్యంతో మీరు కూడా నిర్వహించాలి ఏమిటి ? వారి భావన స్వదేశీయత. ఇప్పుడు మీరు అడగవచ్చు. అప్పట్లో అంటే మనం బానిసలం. ఆంగ్లేయుల ప్రభుత్వం కొనసాగేది. ఈస్టిండియా కంపెనీ వ్యాపారం సాగేది. అందుకని నాడు ఈ స్వదేశీయత అనే లక్ష్యంతో వారు ఉద్యమించవలసి వచ్చింది కానీ ఇప్పుడు మనం బానిసలము కాదు కదా ! ఇప్పుడు మనల్ని పాలిస్తున్నది. ఆంగ్లేయుల ప్రభుత్వం కాదు కదా ? మనం స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం కదా అని మీరు అనవచ్చును. ఈ విషయానికి సంబంధించిన వాస్తవాన్ని మనం తెలుసుకుందాం.

నేడు కూడా మనం మనదేశాన్ని బానిసదేశంగా చేసిన ఆ ఈస్టిండియా కంపెనీని మరచిపోయే స్థితి లేదు. సమస్య ఏమిటో తెలుసా ఏ ఈస్టిండియా కంపెనీని మన పూర్వీకులు సమస్తం త్యాగం చేసి ఎన్నో ఉద్యమాలను తలపెట్టి

తనువును ధనాన్ని, చివరకు ప్రాణాన్ని సైతం లెక్క పెట్టకుండా పోరాడి వెళ్ళగొట్టారో అదే ఈస్టిండియా కంపెనీ తిరిగి మనముందుకు వచ్చింది. ఏ ఈస్టిండియా కంపెనీని కోట్లమంది ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో ఉద్యమాలను చేపట్టి మనము తరిమికొట్టామో అదే ఈస్టిండియా కంపెనీ మరలా నేడు మనముందు ఉన్నది. మరి ఇప్పుడు ఏమి చేయాలి అది 400 సంవత్సరాల క్రితము వచ్చింది. అప్పట్లో జహంగీర్ రాజుగా ఉండేవాడు. జహంగీర్ ఆహ్వానించాడు ఈస్టిండియా కంపెనీని అదే ఈస్టిండియా కంపెనీ మళ్ళీ వచ్చింది అది ఇలా తిరిగి వచ్చింది అంటే మరలా మనం స్వదేశీ ఉద్యమాన్ని చేపట్టవలసి ఉంటుంది. లేకుంటే ఏమి జరుగుతుంది. ఈస్టిండియాకంపెనీకి. మనం వ్యాపారానికి అనుమతిచ్చి నట్లయితే ఏదో ఒకరోజు మనదేశం మరలా బానిసదేశంగా మారుతుంది.

పైగా ఈసారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉన్నది. ఎందుకంటే ఇప్పుడు ఈస్టిండియా కంపెనీ ఒక్కటే మన మధ్యకు రాలేదు. దానితో పాటు 4000 ఇతర విదేశీ కంపెనీలు కూడా వచ్చాయి. ఇవన్నీ మనదేశాన్ని క్రమక్రమంగా బానిసదేశంగా పరాధీనదేశంగా మార్చడం మొదలు పెట్టాయి.భానిసత్వం ఎలా వస్తుంది మొట్టమొదటగా ఏ సమాజమైనా, దేశమైనా ఆర్థికంగా భానిస అవుతుంది. ఆ తరువాత అదే దేశం రాజకీయముగా భానిస అవుతుంది. అటు తరువాత ఆ దేశం సామాజిక ముగానూ సాంస్కృతికముగానూ పరాధీనము అవుతుంది. ప్రస్తుతం భారతదేశంలో కొనసాగుతున్నది ఆర్థిక బానిసత్వానికి చెందిన కాలం. దీని తరువాత మనం రాజకీయముగా కూడా బానిసలం కావలసి ఉంటుంది. అందుకే ఇప్పుడు మరలా ప్రమాదం వాటిల్లినది మొదటి ఈస్టిండియా కంపెనీ వచ్చినపుడు మన స్వాతంత్ర్యాన్ని కోల్పోయాము. ఇప్పుడు ఈస్టిండియా వచ్చింది. దానితో పాటుగా 4000 ఇతర విదేశీ కంపెనీలు కూడా వచ్చాయి.

అందువల్ల మన స్వాతంత్ర్యానికి ప్రమాదం పొంచి ఉన్నది. అందుకే మరలా స్వదేశీ ఉద్యమం చేపట్టవలసి ఉన్నది. మీకు తెలుసుకదా స్వదేశీ ఉద్యమం వల్లనే మనం పోగొట్టుకున్న స్వాతంత్ర్యం సాధించుకున్నాం. ఇప్పుడు మరలా స్వదేశీ ఉద్యమం కొనసాగించడం వల్లనే మనం మన స్వాతంత్ర్యాన్ని

సాధించగలుగుతాం. అందుకే లోకమాన్య తిలక్ మహాశయులు 1905లో ఉద్ఘాటించిన సత్యాన్ని మనం ఎన్నడూ మరువకూడదు. ఆ సత్యాన్ని తిరిగి మనం మనజీవితంలో ఆవిష్కరింపజేసుకోవాలి. అంటే స్వదేశీ ఉద్యమాన్ని నడపాలి. అందుకే గణపతి ఉత్సవాలను జరుపుకునేటట్లయితే స్వదేశీ ఉద్యమసహితముగా జరుపుకోవాలి. ఇదే ఆనాడు వారు ప్రారంభించినది

మరి ఇప్పుడు మేము ఏమి చెయ్యాలి అని మీరు అడుగవచ్చు. ఆనాడు వారు చేసిన పనినే ఈనాడు మనం చెయ్యాలి. ఊరూర వీథి వీథిలోనూ ఈ విదేశీ కంపెనీలను బహిష్కరించాలి. మనదేశానికి మరలా వచ్చిన ఈస్టిండియా కంపెనీ మరియూ దానితో పాటుగా వచ్చిన 4000 విదేశీ కంపెనీల ఉత్పత్తులు నేడుభారతదేశంలోని విపణిలో బజారులో అమ్మబడుతూ వున్నాయి. ప్రతి దుకాణములోనూ ఈ విదేశీ ఉత్పత్తులు అమ్మబడుతూ వున్నాయి. అందువల్ల మనం కొని ఇంటికి తెచ్చుకుంటున్నాం. అంటే మనం సముపార్జించిన ధనాన్ని దుకాణదారుడికి చెల్లించి తీసుకుంటున్నాము. ఆ ధనం ఎక్కడకు పోతుంది. దానిలో ఆ దుకాణదారుడు తన కొద్దిపాటి లాభాన్ని తాను ఉంచుకుని మిగిలిన డబ్బును ఆ విదేశీ కంపెనీలకే చేరవేస్తాడు. ఆవిదేశీ కంపెనీలు ఆ డబ్బును మనదేశం నుంచి బయటకు తీసుకుపోతాయి. ఎలాగైతే మొదట్లో ఈస్టిండియా కంపెనీ తమ ఉత్పత్తులను ఇక్కడ అమ్మి డబ్బులను ఇంగ్లాండ్‌కు తీసుకుపోయేదో అదే త్రోవలో ఈ 4000 విదేశీ కంపెనీలు మనదేశంలో ఈ ఉత్పత్తులను అమ్మి లాభాల రూపంలో వచ్చిన సంపదను తమ దేశాలకు తరలించుకుంటూ ఉన్నాయి.

మరి ఆ ఉత్పత్తులను అన్నింటినీ కొనుగోలు చేసేది ఎవరు మనమే కొంటాం. మీరు ఒక్క విషయం ఆలోచించండి. మీరంతా విదేశీ వస్తువులనే కొనివాడుతూ వుంటే అది చూసి లోకమాన్య తిలక్ మహాశయుల ఆత్మ ఘోషించిందా మరో విషయం ఆలోచించండి. ఒక వైపు మనం విదేశీ వస్తువులనే కొనుగోలు చేస్తూ వుంటే స్వదేశీయత అనే పవిత్ర లక్ష్యంతో ప్రారంభమైన ఈ గణపతి ఉత్సవాలను మనకు జరుపుకునే అధికారం ఉన్నదా ఎందుకంటే లోకమాన్య తిలక్ స్పష్టంగా తెలియజేశారు. స్వదేశీయతను దృఢ దీక్షతో పాటించే వారే గణపతి ఉత్సవాలను

నిర్వహించాలి. కానీ నేడు మనం ఆ మాటను అనుసరించడం లేదు. మన ఇంటిలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో విదేశీ వస్తువులు వాడబడుతూ ఉన్నాయి. మరి మనం ఈ గణపతి ఉత్సవాలనుఎలా జరుపుకోగలం.

మీకు అనిపించవచ్చును. మనం వాడే విదేశీ వస్తువులు ఏమిటి అని, మీరు ఉదయమే నిద్ర లేచి టీ త్రాగుతారు. అది విదేశీ కంపెనీకి చెందినదే దాని పేరు బ్రూక్‌బాండ్ మరొకటి లిప్టన్. ఇంకొకటి తాజ్‌మహల్. అలాగే D.C.T.ఒకటి I.T.C, గాడ్ ఫ్రేఫిలిఫ్స్, తరువాత కాఫీ తాగేటట్లయితే నెస్లే, రిచ్‌బ్రూ, ఇలా కాఫీ, టీ త్రాగిన తరువాత పళ్ళుతోముకుంటారు. దానికి కోల్‌గేట్‌ని ఉపయోగిస్తారు. క్లోజప్, సిబాకా, ఫోర్‌హన్స్, పెప్సోడెంట్ ఇవన్నీ విదేశీ కంపెనీలే. ఆ తరువాత సబ్బును ఉపయోగిస్తారు స్నానానికి. అది లక్స్, లైబోయ్, లిరిల్, రెక్సోనా, పియర్స్, లక్మే, పామోలీవ్, జాన్సన్ & జాన్సన్ ఇలా ఎన్నో విదేశీ కంపెనీలకు చెందిన సబ్బులు ఇంకా వీల్, రిన్, మైక్రోసిస్టమ్ ఆల్ట్రా, ఇలా ఎన్నో విదేశీ కంపెనీల పౌడర్‌లు సబ్బులు, ఇక ఈ మధ్య తొడుక్కునే బట్టలు కూడా విదేశీ కంపెనీలకు చెందినవే. మనదేశంలో అమ్ముడు పోయేవి, పీటర్ ఇంగ్లండ్, అలాగే జీన్స్‌లో ఫ్లైయింగ్ మిషీన్ ఇలాగే మరెన్నో విదేశీ కంపెనీల జీన్స్‌లు అమ్ముడుపోతూ ఉంటాయి. అడిడాస్. ప్యూమా లాంటి బట్టలు కూడా అమ్ముడుపోతూ వుంటాయి. ఆపైనా విదేశీ కంపెనీల చెప్పులు బాటా, బి.ఎస్.సీ, బ్యూమా, టైగర్ ఇవన్నీ విదేశీ కంపెనీలే. ఇక మనం బజారుకు వెళతాం ఎప్పుడైనా దాహం వేస్తే పెప్సీ కోలా త్రాగుతాం. కోకోకోలా, లిమ్కా, థమ్సప్, సిట్రా, ఇవన్నీ కూడా విదేశీ కంపెనీలవే. ఒక్కోసారి మీరు టాఫీలు, చాక్‌లెట్లు తింటూ ఉంటారు. క్యాట్‌బరీస్, నెస్లే ఇవీ విదేశీ కంపెనీలవే. వీటితోపాటు అప్పుడప్పుడు బంగాళదుంప చిప్స్ తింటూ ఉంటారు. రఫేల్స్, హాస్టెస్ ఇవి విదేశానికి చెందినవే. ఇంకా మ్యాగీ తింటూ వుంటారు. అది కూడా విదేశీ కంపెనీవే.

మీరే ఆలోచించండి. ఒక కాలంలో గణపతి ఉత్సవాలను జరుపుకునే వారందరూ స్వదేశీయతను పాటించేవారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించేవారు. అటువంటిది ఇప్పుడు అందరి ఇళ్ళల్లోకీ విదేశీ వస్తువులు వస్తున్నాయి. మరి గణపతి పూజ వెనుక ఆ పవిత్రమైన ఉద్దేశ్యం ఏది. ఉదయం

నుండి సాయంత్రం వరకూ మన, అన్నీ విదేశీ వస్తువులనే కొంటూ ఉన్నాం. ఎవరికైనా నీవు విదేశీ వస్తువులను ఎందుకు కొంటున్నావు అని ప్రశ్నిస్తే తాను అంటారు విదేశీ వస్తువులోనే నాణ్యత బాగా ఉంటుంది అని. అతను లోకమాన్యతిలక్ మాటలను పూర్తిగా విస్మరించారు. ఇటువంటి సామాన్యమైన ఉత్పత్తులలో నాణ్యత అనేది విదేశాన్ని బట్టి ఎక్కడుంటుంది. నాణ్యమైన ఉత్పత్తులను అందరూ ఉత్పత్తి చేయగలరు. ఈ సత్యాన్ని ఆలోచించేవారు ఆనాడు లోకమాన్యతిలక్ విదేశీ వస్తువులను బహిష్కరించినది. వారు మనకంటే ఎంతో ముందుచూపుకలిగిన వారు, ఆయన ఎంతో పేరున్న వకీలు నాణ్యత గురించి వారికి తెలియదా మీరే ఆలోచించండి. వాటిలో అధిక నాణ్యత ఉంటుంది అన్న భ్రమతో మనం ఎక్కువ డబ్బులు వెచ్చించి విదేశీ వస్తువులను కొనుగోలు చేస్తుంటాం.

ఈ తప్పుడు అభిప్రాయము కారణముగా జరుగుతున్న హాని ఏమిటో తెలుసా ప్రతిరోజూ మనం చెమటోడ్చి సంపాదించిన వేలకోట్లరూపాయలను నిష్కారణంగా విదేశాలకు తరలిస్తూ వున్నాం. మనదేశంలోని ధనమంతా విదేశాలకు పోతూ వుంటే మరి మనదేశం ఎలా అభివృద్ధిని సాధిస్తుంది. దేశం క్రమక్రమంగా ఆర్థికంగా బలహీనపడుతూ వుంది. ఆర్థికంగా శక్తిహీనమైన దేశం రాజకీయంగానూ ఊడిగం చేయవలసి వస్తుంది. భానిసదేశంగా మారుతుంది. ఇలా అయిన దేశం సామాజికముగానూ, సాంస్కృతికముగాను బానిసదేశం అవుతుంది. అందుకే మనం మరలా స్వదేశీ ఉద్యమాన్ని నడుపవలసి ఉన్నది. ఇంటింటికీ వెళ్ళి అందరికీ వాస్తవాలను వివరించవలసి ఉన్నది. ఆనాడు ఎలాగైతే లక్షల మంది యువకులు ఇంటింటికీ వెళ్లి ఇంగ్లాండులో తయారైన వస్తువులను కొనుగోలు చేయవద్దని, విదేశీ వస్తువులను వాడవద్దని తద్వారా మనదేశానికి మనకీ తీవ్రనష్టం వాటిల్లుతుందని సవివరముగా తెలియజేసే వారో అదే విధంగా నేడు మనమూ ఇంటింటికి వెళ్ళి స్వదేశీయతను ప్రచారం చేయవలసి ఉన్నది. విదేశీ వస్తువులను బహిష్కరించమని జనులను చైతన్యపరచవలసి ఉన్నది. ఎందుకంటే ఈ విదేశీ వస్తువులను కొనడం వలన మనకు మూడు విధాలైన నష్టం కలుగుతుంది.

మొట్ట మొదటి హాని మనధనం మనదేశం దాటి బయటకు పోతుంది. రెండవహాని మనదేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులు అమ్ముడు పోవు ఈ కారణం చేత మన కర్మాగారాలు క్రమక్రమంగా మూతబడతాయి. దీనివల్ల ఈ కర్మాగారాలలో పనిచేసే కార్మికులు నిరుద్యోగులు అవుతారు. ఇక మూడవ హాని ఏమిటంటే పెరిగిన నిరుద్యోగం వలన మనదేశంలో పేదరికం పెరుగుతుంది. ప్రస్తుతం మనదేశంలో పేదరికం ఏస్థాయిలో ఉన్నదంటే దాదాపు 40 కోట్ల మంది పేదరికంలో మ్రగ్గుతున్నారు. వారి పేదరికం ఏ స్థాయిలో ఉన్నదో తెలుసా, వీరిలో 15 కోట్ల మంది వద్ద ఖర్చు చేయటానికి రోజుకు 5 రూపాయలు కూడా లేదు. ఇంకా 10 కోట్ల మంది పరిస్థితి చూస్తే వారి ఖర్చుచేయటనికి రోజుకు 1 రూపాయి కూడా లేదు. ఇక 5 కోట్ల మంది పరిస్థితి వారు ఖర్చుచేసేందుకు రోజుకు 50 పైసలు కూడా లేదు. ఇక మన ప్రభుత్వమే ప్రకటించిన గణాంకాల ప్రకారం 1991 నుంచి 1998 మధ్యలో మనదేశంలో అదనంగా 8 కోట్లమంది పేదవారయ్యారు. 1991లో పేదల సంఖ్య 32 కోట్లు కాగా 1998 నాటికి 49 కోట్లు అయ్యింది. ఇలా పేదరికం పెరుగుతూ పోతుంది. ఎందుకంటే విదేశీకంపెనీలు మనదేశంలోకి అలా చొచ్చుకుని వస్తున్నాయి. మన కర్మాగారాలు మూతబడుతూ ఉన్నాయి. ఇలా ఎన్ని కర్మాగారాలు మూతబడ్డాయంటే గత ఎనిమిది సంవత్సరాలలో రెండు లక్షల అరవై రెండు వేల కర్మాగారాలు మనదేశం మొత్తం మీద మూతబడ్డాయి. మీరే ఆలోచించండి. ఈ కర్మాగారాలలో పనిచేసే కార్మికులందరూ ఎక్కడికి పోయారు. ఏమైపోయారు. వారందరూ నిరుద్యోగులై పోయారు. బీదవారైనారు. అందుకే పేదరికం పెరిగింది. వీరి ఈ దుస్థితికి ఎవరిది బాధ్యత.

ఈ దుస్థితికి మొదటి బాధ్యత ప్రభుత్వానిది. వారు అసలు ఈ విదేశీ కంపెనీలను ఆహ్వానించడమెందుకు. ఇందుకు సమాధానం మనదేశంలోని ప్రభుత్వాలు ఎంత దారుణంగా పతనమయ్యాయంటే వారికి కావలసినది కేవలం పదవి మరియూ డబ్బు దీనికోసం వారు ఏమి చెయ్యటానికైనా సిద్ధపడతారు.

ఇలా ప్రభుత్వాలైతే పూర్తిగా భ్రష్టుపట్టిపోయాయి. అవి అన్ని విధాలుగా దేశాన్ని సర్వనాశనం చేసే పనిలో నిమగ్నం అయ్యి వున్నాయి. మరి ఇప్పుడు మనం ఏమి చేయాలి. ఏమి చెయ్యాలన్నా మనమే చెయ్యాలి. మరి మనం ఏమి చేయగలం అంటే **మనం చేయగలిగిన కనీస కార్యం ఇప్పుడు కొనసాగుతున్న విదేశీ ఉత్పత్తుల కొనుగోలును ఆపడం ఇది అయితే చేయగలం గదా అందరమూ స్వదేశీయతను పాటించగలము కదా. కనీసం ఈ పనినైనా చెయ్యగలము కదా.** మనం ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంకాలం వరకూ మన ఇంటిలోకి కొని తెస్తున్న ఈ విదేశీ వస్తువులను ఆపివేస్తే ఇలా లాభాలు గడిస్తున్న విదేశీ కంపెనీలు అన్నీ క్రమక్రమంగా మూతబడతాయి. నాడు ఈస్టిండియా కంపెనీ విషయంలో జరిగినట్లుగా.

అందుకే ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ స్వదేశీ ఉద్యమాన్ని నడపాలి. వినాయకుని ఉత్సవాలతో పాటుగా మరలా స్వదేశీయతను దేశమంతటా ప్రచారం చెయ్యాలి. మరి అందుకోసం ఏమి చెయ్యాలి. ఇక్కడ మొట్టమొదటగా మనం తెలుసుకోవలసినది ఏమిటంటే మీరంతా కాఫీ, టీలు త్రాగటం మానండి. ఇప్పటికీ ఆ అలవాట్లు ఎవరికైతే లేవో వారు ఎంతో బుద్ధిమంతులు. ఇక ఆ అలవాట్లు ఉన్న వారు ఖచ్చితంగా బుద్ధిహీనులే అది ఎలాగంటే మనదేశం టీలు, కాఫీలు త్రాగటానికి అనుకూలమైన దేశం కాదు. మనదేశంఎక్కువ ఉష్ణోగ్రత కలిగిన దేశం. మీకు తెలుసా మనకు దాదాపు 9 నెలలు మనదేశంలో వేడిగానే ఉంటుంది. ఇటువంటి ఉష్ణదేశంలో టీ, కాఫీలు త్రాగకూడదు. ఎందుకంటే టీ వేడిచేసే పదార్థం కాఫీ అంత కంటే వేడిచేసే పదార్థం. వేడి ఎక్కువగా ఉండే దేశాలలో ఎక్కువ వేడి చేసే పదార్థాలను తీసుకోకూడదు.

ఇక రెండవ కారణం ఏమిటంటే టీలోనూ కాఫీలోనూ విషముంది. ఇవి రెండూ కాన్సర్ కారకాలు మీరు ఎప్పుడైనా ఎన్‌సైక్లోపీడియా విజ్ఞాన సర్వంను చదివేటట్లయితే అందులో చూడండి కెఫిన్, మరియూ టెనిన్‌ల ప్రక్కన మైల్డ్ ఫామ్ ఆఫ్ పాయిజన్, అంటే స్లోపాయిజన్ అంటే, దీర్ఘకాలికంగా పనిచేసే విషం అని రాసి ఉంటుంది. మరి మనం ప్రొద్దునే విషం త్రాగటం మంచి విషయమా

చెప్పండి. పైగా ఈ విషం మనల్ని వ్యసనపరులుగా చేస్తుంది. వ్యసనమంటే రోజూ టీ కానీ, కాఫీ కానీ, తాగుతూ ఉంటే ఏదైనా ఒక్క రోజు అవి మానివేస్తే మనకు తలకాయ నొప్పి వస్తుంది. ఒళ్ళునొప్పులు వస్తాయి. ఇక ఏ పనిచేయలేక పోతాము. మనస్సు స్థిమితంగా ఉండదు. త్రాగుబోతుకు రోజూ మద్యం కావలసినదే ఈ స్థితి కూడా అటువంటిదే. మరి మీరు ఈ వ్యసనాలకు బానిసలవ్వటం మీకు సమ్మతమేనా కోరి ఎవ్వరూ వ్యసనాలకు బానిస అవ్వాలని అనుకోరు. అందుకు గాను మనం కాఫీ, టీలు త్రాగకూడదు. మన చుట్టు ప్రక్కల వారికి ఆ అలవాటు ఉంటే వారిని ఒప్పించి మాన్పించాలి. ఎందుకంటే మనం చూస్తూ చూస్తూ మన ఇళ్ళల్లో వారి చేతనే విషం తాగిస్తామా, వారు క్యాన్సర్ బారినపడితే మీరు సంతోషంగా ఉండగలరా, అందుకే వారికి కూడా నచ్చజెప్పి ఈ అలవాటును మాన్పించాలి. వారు కాఫీటీలను అలవాటు పడటానికి కారణం వారికి వాటిలో విషమున్నదన్న వాస్తవం తెలియకపోవటమే మీ కుటుంబసభ్యులనే కాదు మీ బంధువులు, పెద్దవారు, పరిచయస్తులు, ఎవరైనా కాఫీ, టీలు త్రాగుతుంటే వారికి వివరించి ఆ అలవాటు నుండి బయటపడేలా సహకరించండి. తద్వారా వారి ఆరోగ్యానికి సహకరించిన వారు అవుతారు. వారికి అనసవర ఖర్చును తగ్గించిన వారవుతారు. మనదేశ ప్రజలందరూ కాఫీ, టీలు త్రాగడం మానివేస్తే సంవత్సరానికి 7 వేల కోట్లు మనదేశానికి ఆదా అవుతుంది. ఇలా అయితే ఎంతమందికి మనం ఉపాధి కల్పించవచ్చు ఆలోచించండి.

సరే మరి కాఫీ, టీలు త్రాగకూడదు. ఇక ఏమీ త్రాగాలి. స్వచ్ఛమైన ఆవుపాలు త్రాగవచ్చును. దీని వలన మనకు ప్రయోజనము ఏమిటి దేహము యొక్క శక్తి సామర్థ్యాలు ఎలాగూ పెరుగుతాయి. దానితో పాటుగా బుద్ధి కూడా సూక్ష్మమవుతుంది. ముఖ్యంగా విద్యార్థులు, యువజనులు ఆవుపాలు త్రాగడం ఎంతో అవసరం. వారి స్మరణశక్తి పెరిగి వారు కుశాగ్రబుద్ధికలవారు కావాలంటే వారు తప్ప కుండా దేశవాళీ ఆవుపాలు త్రాగవలసి వుంది. ఆవు పాలు త్రాగడం వలన స్మరణశక్తి వృద్ధి పొందటమే కాకుండా ఆవుపాలు తేలికగా అరుగుతాయి. కూడా ఎవరైనా ఆవుపాలు త్రాగలేకపోయినా కాఫీ, టీలను మాత్రం త్రాగకూడదు. ఇక మాకు అలవాటు అయిపోయింది వాటిని వదలలేక పోతున్నాం అని ఎవరైనా

అంటే వారి నుంచి ఆ కాఫీ, టీలను మాన్పించడం ఎలాగంటే మీరు టీ తయారు చెయ్యటానికి నీళ్ళను వేడిచేస్తారు కదా ఆ వేడినీళ్ళలో తులసి ఆకులను వెయ్యండి. ఆపై అదే నీటిలో శొంఠి పొడిని వెయ్యండి. లేదంటే అల్లం వెయ్యండి. ఆనీటినీ వేడి చెయ్యండి. అలా మరిగించిన నీటిని కప్పులో పోసుకుని త్రాగడం మొదలు పెట్టండి. రోజుకు రెండు మూడుసార్లు త్రాగండి. కాఫీ, టీలు త్రాగే అలవాటు పూర్తిగా తగ్గిపోతుంది.

ఎవరికైతే ఈ ద్రావకాన్ని తయారు చేసుకోవడం కూడా కుదరదో వారు టీకోసం వేడిచేయబడిన ఆ నీటిని మాత్రం తీసుకోండి ఇలా వేడినీటిని త్రాగడం వలన ఎన్నెన్ని ప్రయోజనాలున్నాయో తెలుసుకుందాం. వేడి నీరు త్రాగడం వలన ఎప్పటికీ మధుమేహం రాదు అంతేకాదు వేడినీళ్ళు త్రాగడం వలన ఆర్థ్రరైటిస్ రాదు. కీళ్ళు నొప్పులు బాగా బాధించే వారికి ఆర్థరైటిస్ సమస్యలు ఈ వేడినీరు త్రాగడం వలన రాదు. ఇంకా మీ కడుపు ఎప్పటికీ చెడిపోదు. మీకు ఉదర సమస్యలేవీ రావు. వేడినీరు త్రాగడం వలన గొంతు ఎప్పుడూ పాడుకాదు. దగ్గు కూడారాదు. వేడినీరు త్రాగటం వలన ఎప్పుడూ పడిశం పట్టదు. జలుబు రాదు. ఇంకా న్యూమోనియా వచ్చే అవకాశమే లేదు. వేడినీరు త్రాగటం వలన స్థూలకాయం రాదు. ఎప్పటికీ శరీరం అనవసరంగా బరువు పెరగటం జరుగదు. ఇన్ని ఉపయోగాలు ఉన్నాయి. వీటన్నింటిని మనకు కలిగే ప్రధానమైన ఉపయోగం వేడి నీటిని త్రాగడం వలన మనం వైద్యుణ్ణి సంప్రదించవలసిన అవసరమే రాదు.

అయితే ఈ వేడినీళ్ళు త్రాగే పద్ధతి ఏమిటంటే ఉదయమే నిద్రలేచి ఒకటి లేదా రెండు గ్లాసులు వీలైతే మూడు గ్లాసులు గోరు వెచ్చని నీరు త్రాగాలి. ఆ తరువాతనే మీరు శౌచక్రియలు, కాలకృత్యాలు తీర్చుకోవాలి. ఇది చాలా విలువైన ఔషధం జీవితం అంతా మీరు ఆరోగ్యంగా ఉండాలంటే మీకు ఔషధాలు అవసరం లేకుండా ఉండాలంటే మనం ఎప్పుడూ రోగగ్రస్తులం కాకుండా పూర్తిశక్తి సామర్థ్యాలతో ఉండాలంటే అందుకు ఇది ఒక్కటే అత్యుత్తమమైన ఔషధం. ఇక మీ ఇంటికి వచ్చిన అతిథులకు మీరు టీ ఇవ్వకండి. ఎందుకంటే అతిథి సాక్షాత్తు భగవంతుడే. దేవునితో సమానమైన అతిథికి విషమివ్వడం ఎంతవరకూ సబబు

వారు ఒక వేళ తెలియక అడిగినా మీరే వారికి చెప్పండి. అతిథి దేవుని ప్రతిరూపము అటువంటి అతిథికి మేము విషం ఇవ్వలేము అని చెప్పండి. అవకాశం ఉంటే దేశవాళీ ఆవుపాలు ఇవ్వండి. లేదంటే తులసీ ఆకులు శొంఠితో చేసిన తేనీరివ్వండి. ఈ సత్యాలను మీరే కాకుండా మీ వారందరికీ తెలియచేయండి. ఎందుకంటే ఎంత ఎక్కువ మందికి ఈ విషయం తెలిస్తే దేశానికి అంత మంచిది అలాగే మరొక విషయం తెలుసుకుందాం.

మీరు ఎప్పుడూ కోల్గేట్, పెప్సోడెంట్ వంటివి కొననే కూడదు. ఎందుకంటే ఇవన్నీ విదేశీ కంపెనీల వస్తువులు కనుక, అంతే కాదు. ఇవి కొనకుండా ఉండటానికి మరొక కారణం ఉంది. ఈ పేస్టులన్నీ చాలా నాశిరకానికి చెందినవి. చెత్తరకానికి చెందినవి ఎందుకంటే కోల్గెట్‌కు చెందినవాడు కోల్గేట్‌ను ఎలా తయారు చేస్తాడో ఎప్పుడూ చెప్పడు. అలాగే పెప్సోడెంట్ తయారు చేసేవాడు దానిలో ఏమి కలుపుతాడో చెప్పడు. అంతేకాదు ఈ కోల్గేట్ మీద కానీ, ఫోర్‌హ్యాన్స్ మీద కానీ, సిబాకా మీద కానీ, పెప్సోడెంట్ మీద కానీ, నాణ్యతకు చెందిన I.S.I. గుర్తు ఉండనే ఉండదు. ఈ టూత్‌పేస్టలన్నీ నాశిరకానివి ఎలాగంటే ఇవన్నీ చనిపోయిన జంతువుల ఎముకలపొడితో తయారుచేస్తారు. ఇవి నోటిలో పోయడం వలన మన నోటి దుర్వాసన పోతుందా, లేదా పళ్ళు పుచ్చిపోకుండా అది ఏమైనా కాపాడుతుందా ? మరో వైపు చనిపోయిన జంతువుల ఎముకల పొడిని ప్రతిరోజూ నోటిలో రాస్తూ మనం శాకాహారులం అని చెప్పుకుంటున్నాం. అంతేకాదు మీరే ఆలోచించండి. ఆ నోటితోనే మనం వినాయకునికి జైకొట్టడం ఎంతవరకూ సబబు ఇలా అపవిత్రమైన నోటితో వినాయకుడిని పూజించే అధికారం మీకు ఉన్నదా. అందుకే ఇక మీరు ఎప్పుడు వీటిని ఉపయోగించకండి. ఆపైన ఈ పేస్టులు ఉపయోగించకుండా ఉండటానికి మరొక కారణం ఉన్నది. అది ఏమిటంటే ఈ పేస్టలలో సింథటిక్ డిటర్జంట్ ఉన్నది అది ఏమిటంటే రసాయనశాస్త్రంలో ఒక పదార్థం ఉన్నది. సోడియంలారెయిల్ సల్ఫేట్ ఈ పదార్థం బట్టలు ఉతకటానికి పని చేస్తుంది. రిన్, సర్ఫ్, ఏరియల్, వీటితో బట్టలు ఉతుకుతున్నప్పుడు నురగవస్తుంది కద. అది దీనివలనే వస్తుంది. దీనినే సింథటిక్ డిటర్జెంట్ అంటారు. బట్టలు ఉతకటానికి ఉపయోగించే పదార్థాన్ని ఎవరైనా నోట్లో పెట్టుకుంటారా?

మేము ఎన్నో సార్లు చాలామందిని అడిగి చూశాం. మీరెందుకు పేస్ట్‌లు వాడుతున్నారు అని. వారంటారు ఈ పేస్ట్‌వల్ల మంచి నురగవస్తుంది. అందుకని అంటారు. మరి నురగ రిన్‌తో అయితే చాలా ఎక్కువగా వస్తుంది. దాని తోటే పళ్ళు తోముకోవచ్చు గదా, టూత్‌పేస్ట్‌లో నురగవచ్చేది. సోడియం లార్‌రైయిల్ వల్ల ఇది కేన్సర్ కారకంగా పనిచేస్తుంది. అందుకు ఈ పేస్ట్‌లు మంచివి కాదు. అర్థమైనది కదా!

మరొక విషయం. ఎప్పుడూ మీరు బ్రెష్‌ను ఉపయోగించకండి. మనము ఉపయోగించే టూత్‌బ్రెష్ చాలా చెడు చేస్తుంది. ఎలా అని అడగవచ్చు. టూత్‌బ్రెష్ ప్లాస్టిక్‌తోటి తయారవుతుంది. ఆ బ్రెష్‌లోని బ్రెసల్స్ అన్నీ, ఆపోగులన్నీ ప్లాస్టిక్‌వి. అది ఎంతో కఠినమైన పదార్థం మీరు ఏ బ్రెష్‌తో నోట్లో తోముతూ ఉంటారో అదే బ్రెష్‌ను అంతేసేపు చేతిపైన ఒకసారి తోమి చూడండి. అలాగే తరువాతి రోజు కూడా చేసి చూడండి. అలా 4-5రోజులు చేతిపైన బ్రెష్ చేసి చూడండి. ఇక ఆరవరోజు మీరు అదే చేతిపై బ్రెష్ చేసేటప్పుడు మీకు రక్తం వస్తుంది. ఇలాంటి బ్రెష్‌ను మనం ప్రతిరోజూ అతి సున్నితమైన చిగుళ్ళ మీద ప్రయోగిస్తూ ఉంటాము. మీరు మీ చిగుళ్ళకు ఎంతటిహాని చేస్తున్నారో తెలుసుకున్నారుగా. అందుకే ఇక ఎప్పుడూ మీ నోటిలోకి బ్రెష్‌ను ఉపయోగించకండి.

మీకు మరో విషయం చెబుతాను ప్రస్తుతం ప్రపంచంలో. అమెరికాలో అత్యధికంగా పేస్ట్‌ను ఉపయోగించడం బ్రెష్ చెయ్యడం బాగా ఎక్కువగా జరుగుతూ వుంది. అదే అమెరికాలో దంత సమస్యలు ఉన్న రోగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అందుకే ఎప్పుడూ పేస్ట్‌ను ఉపయోగించండి. బ్రెష్‌ను వాడకండి. ఇక వీటిని ఉపయోగించవద్దు అనటానికి మరో కారణం మన ఈ చిగుళ్ళు ఎంతో సున్నితంగా ఉంటాయి. అందుకు కారణం మనదేశం ఉష్ణదేశం అధిక ఉష్ణోగ్రత కలిగిన దేశాలలోని జనులకు చిగుళ్ళు ఎంతో సున్నితంగా ఉంటాయి. అందుకే ఎక్కువమందికి ఈ చిగుళ్ళనుంచి రక్తం కారుతూ ఉంటుంది. చాలామంది ఈ పైరియా సమస్యతో బాధపడుతూ ఉంటారు. అటువంటి సున్నితమైన చిగ్గుళ్ళపై మనం ప్లాస్టిక్‌తో చేసిన బ్రెష్‌ను ఉపయోగిస్తున్నామంటే వాటికి తీవ్రమైన హానిని తలపెడుతున్నాయనే అర్థం మరి ఏమి చెయ్యాలి.

అన్నింటికన్నా ఉత్తమమైనది. వేపపుల్లతో పళ్ళు తోము కోవడం, చాలా చోట్ల మనకు వేపపుల్ల దొరుకుతూ ఉంటుంది. దానిని ఎలా ఉపయోగించాలి కొద్ది సేపు వేపపుల్ల నమలాలి. అలానమలడం వలన ఆ పుల్లలో సహజంగా బ్రెజిల్స్ తయారవుతాయి. అంతమెత్తగా, సున్నితంగా బ్రెజిల్స్ ఇక ఏ బ్రెష్‌లోనూ ఉండవు. దానిని ఉపయోగించి మీరు దంత ధావనం చెయ్యండి. ఇలా వేపపుల్లను ఉపయోగించడం వలన మూడు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది వేప అత్యధికంగా ఆక్సిజన్‌ను వెలువరిస్తుంది. రాత్రిపూట కూడా ఆక్సిజన్‌ను వెలువరిస్తుంది. పగటిపూట కూడా ఆక్సిజన్‌ను వెలువరిస్తుంది. మనకు ఆక్సిజన్ అత్యవసరం ఇక వేపలో వున్న రెండవలక్షణం వేప 300 రకాల క్రిములను సంహరించగలదు. అందుకని వేపను ఉపయోగిస్తే పళ్ళు సురక్షితంగా ఉంటాయి. ఇకవ్యాపార ప్రకటనలలో చూపించే రక్షణ కవచం వేపపుల్ల ఇస్తుంది. కానీ కోల్గేట్ వంటి పేస్ట్‌లు కాదు. వేపపుల్ల ఉపయోగించటం వలన మరోక ప్రయోజనం సహజంగా ఈ వేపపుల్లలను అమ్మేవారు బీదవారు అయి వుండటం వలన మనం అవి వారి దగ్గర కొనడం వలన వారికి ఆర్థికంగా చేయూతను ఇచ్చిన వారము అవుతాము. ఒక పేదవానికి కడుపు నింప గలిగితే అదే ప్రపంచంలో గొప్ప ధర్మం. ఎక్కువ సంఖ్యలో జనులువారి వద్ద వేపపుల్లలు కొనడం వలన మనకు ఎలాగూ ప్రయోజనం కలుగుతుంది. వారికి కూడా ఒక ఉపాధి దొరుకుతుంది. కనుక వేపపుల్లతోటి పళ్ళు తోముకోండి.

వేపపుల్లలేకుంటే తుమ్మ పుల్లతో తోముకోండి. ఇవి అవకాశం లేనివారు పళ్ళపొడిని ఉపయోగించండి. ఎర్రటి పళ్ళపొడి, నల్లటిపళ్ళపొడి వీకో వారి పళ్ళపొడి ఇవి దొరుకుతాయి. మన దేశంలో తయారయ్యేవి వాడుకోండి. కావాలంటే మీరే ఇంట్లో స్వయంగా పళ్ళపొడిని తయారుచేసుకోవచ్చు. అది చాలా తేలిక. ఏదైనా ఆయుర్వేద వస్తువులు అమ్మే దుకాణానికి వెళ్ళి త్రిఫల చూర్ణం. అడిగి తీసుకోండి. అందులో కొద్దిగా సైంధవలవణం కలపండి. అంతే పళ్ళపొడి సిద్ధం. దానితో పళ్ళు తోముకోండి చాలా మంచిది. పళ్ళపొడిని ఉపయోగించడం వలన మరో ప్రయోజనం - పళ్ళపొడితో పళ్ళు తోముకోవటానికి మనం చేతి వ్రేలిని

ఉపయోగిస్తాము. ఈ కుడిచేతి చూపుడు వ్రేలిలో ఒక మెరీడియన్ పాయింట్ ఉంది. ఆక్యుప్రజర్ శాస్త్రం అని ఒకటి ఉన్నది. దాని ప్రకారం కుడిచేతి చూపుడు వ్రేలిలో ఆ మెరీడియన్ పాయింట్ ఒత్తిడికి గురవుతుంది. ఆపాయింట్ పెద్ద ప్రేగులకు సంబంధించినది. ఈ వ్రేలిని ఉపయోగించి పళ్ళు తోముకోవటం వలన మన పెద్ద ప్రేగుకు కూడా కావలసిన వ్యాయామం లభిస్తుంది. అంతేకాక ఈ వ్రేలు మన చిగుళ్ళకు చక్కటి మాలీష్ చేస్తుంది. ఇలా చేస్తే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయి కదా మరి. మనకు నాణ్యమైనది ఇదా లేక కోల్గేట్ వంటి పేస్ట్‌లా? ఆలోచించండి.

అయితే ఒక సమస్య రావచ్చు. అందరూ వేపపుల్లను ఉపయోగించుకుంటూ పోతే మరి మన జనాభా ఎక్కువ కదా. ఒక్కొక్కరూ ఒక్కొక్క వేపపుల్లను విరిచినా దేశంలోని వేపచెట్లు అన్నీ అంతమై పోతాయి కదా మరి అందుకు ఏమి చెయ్యాలి. అందుకోసం మనం ప్రతి జన్మదినోత్సవానికి, ప్రతి పుట్టినరోజుకీ ఒక వేపచెట్టుని నాటాలి. ప్రతి సోదరీ, ప్రతిసోదరుడూ మీమీ పుట్టినరోజునాడు ఒక వేపచెట్టుని నాటాలి. పుట్టినరోజు పండుగ జరుపుకోవటానికి ఇంతకు మించి ఉత్తమమైనది మరొకటి లేదు. ఈ మధ్య పుట్టినరోజున ఏం చేస్తున్నారు. ఎక్కడ నుంచో ఒక కేక్‌ను తీసుకు వస్తారు. ఆపైన కొవ్వొత్తి ఒకటి తీసుకువస్తారు. కేక్ చుట్టూ కొవ్వొత్తులు వెలిగిస్తారు. ముందు ఒకదీపంతో ఒక కొవ్వొత్తిని వెలిగిస్తారు. దానితో అన్నింటినీ వెలిగిస్తారు. తరువాత ఊది ఊది వాటిని ఆర్పివేస్తారు. వెలిగే దీపాన్ని ఎప్పుడు ఆర్పుతారో మీకు తెలుసా ఎవరికైనా మృత్యువు సంభవించినప్పుడు ఎవరైనా చనిపోయినప్పుడు మరి మనం ఏమి చేస్తున్నాం. మన పుట్టినరోజు పండుగనాడు వెలుగుతున్న దీపాన్ని ఆర్పుతున్నామంటే ఇక చావటానికి ముందే సిద్ధపడుతున్నట్లు. మరి మీరే చెప్పండి. మనం మూర్ఖులమా, మేధావులమా ఈ విషయం తెలిసి కూడా మీరు ఈ మూర్ఖత్వాన్ని కొనసాగిస్తారా కాదు కదా. మరి మనం మన పుట్టినరోజును ఎలా వేడుక చేసుకోవాలి. పుట్టినరోజు వేడుక జరుపుకోవటానికి అత్యుత్తమమైన పద్ధతి ఒక వేపమొక్కను తీసుకు వచ్చి మీ ఇంటికి దగ్గరలో ఎక్కడ వీలువుంటే అక్కడ నాటాలి.

మరొక విషయం వెలిగించిన దీపాన్ని ఎప్పుడూ ఆర్పకూడదు. కేవలం వెలిగించాలి అంతే దీపాన్ని వెలిగించాలి అని అనుకునేటట్లయితే పుట్టినరోజునాడు భగవంతుని సన్నిధిలో దీపాన్ని వెలిగించిరండి. ఎప్పుడూ దీపాన్ని ఆర్పకండి. ఇక క్రొవ్వొత్తిని అయితే అసలే ఆర్పకండి. ఈ కొవ్వొత్తులను వెలిగించే ఫ్యాషన్ మనకు ఐరోపా నుంచి దాపురించింది. మనదేశంలో కేవలం దీపాలను వెలిగించేవారు. కొవ్వొత్తులను ఎప్పుడూ వెలిగించేవారు కాదు. అందుకే భగవంతుని సన్నిధిలో దీపాన్ని వెలిగించి వుంచండి. మీ ఇంట్లో గానీ ఇంటి దగ్గర గానీ వేపచెట్టును నాటండి. వేపచెట్టును నాటడం అంత జటిలమైన కార్యం కాదు కదా అది ఎంతో తేలికైన పని. అందరూ చేయగలిగిన పని. ఎన్ని కోట్ల మంది ఉన్నారు. మనదేశంలో ప్రతివ్యక్తి తమ తమ పుట్టినరోజున ఒక్క వేప చెట్టును నాటుకుంటూ పోతే ఎన్ని వేప మొక్కలు అవుతాయి. ఈ వేపమొక్కలన్నీ పెరిగిన తరువాత ఎంత అధిక పరిమాణంలో ఆక్సిజన్‌ను వెలువరిస్తాయి. ఇప్పుడే చెప్పుకున్నాం కదా వేపచెట్టు రాత్రింబవళ్ళు ఆక్సిజన్‌ను ఇస్తాయి అని. ఆ ఆక్సిజన్ మనకు ఎంతగానో ఉపకరిస్తుంది. ఇలా చెట్లు నాటడం వలన వాటి నుంచి వచ్చే ప్రాణవాయువు మనకు ఉపకరిస్తుంది. దానితో పాటు వేపపుల్లలూ మనకు ఉపకరిస్తాయి. అందుకే వేపచెట్లను నాటండి.

ఇక్కడ సవినయంగా విన్నవించుకునే విషయం ఏమిటంటే మీరు ఎప్పుడూ లైఫ్‌బాయ్, లక్స్, లిరిల్, పియర్స్, రెక్సోనా వంటిసబ్బులను ఉపయోగించకండి. ఎందుకంటే ఈ సబ్బులన్నీ ఎంతో నాసిరకానికి చెందినవి. ఎంతో మంది అంటూ ఉంటారు. ఇవన్నీ మేము తెల్లగా అవ్వటానికి వాడుతున్నాము అని. కానీ మీరు గమనించండి 20-25 సంవత్సరాలను నుంచి వాడే వారెవరైనా ఏమైనా తెల్లగా వచ్చారేమో, ఒక్కరు కూడా అలా తెల్లగారారు. సబ్బును ఉపయోగించటం వలన తెల్లగా మారుతాం అని అనుకోవడం ఒక పెద్ద అపోహ. అలా ఎప్పటికీ జరుగదు. పైగా సబ్బులో నాణ్యమైన పదార్థాలు ఏమీ ఉండవు. సబ్బు తయారు అయ్యేది కాస్టిక్ సోడాతో, కాస్టిక్ సోడా అంటే సోడియం హైడ్రాక్సైడ్. మీరెప్పుడైనా ప్రయోగశాల నుంచి సోడియం హైడ్రాక్సైడ్ తీసుకుని చర్మంపై వ్రాసుకొని చూడండి.

మీ చర్మం మండుతుంది. అంతటి దారుణమైన రియాక్షన్‌ను కలిగిస్తుంది. ఈ సోడియం హైడ్రాక్సైడ్. దీనినే ఒక పాత్రలోని నీటిలో కలిపి చూడండి. నీరు మరగడం మొదలవుతుంది. అంతటిదారుణమైన ప్రతిచర్యను కలిగిస్తుంది. సోడియం హైడ్రాక్సైడ్, దానితో తయారైన సబ్బును మీరు మీ ఒంటికి రాస్తున్నారు. ఎంతటి మూర్ఖత్వం.

మనం ఈ సబ్బును రాసుకోవడం వలన అందులోని సోడియం హైడ్రాక్సైడ్ ఏం చేస్తుందంటే మన చర్మంపైన సహజంగానే ఒక తైలం ఉంటుంది. అది చర్మానికి ప్రకృతి సహజంగానే ఉంటుంది. భగవంతుడు చర్మాన్ని అలా తయారు చేశాడు. ఎవరికైనా చర్మానికి చెందిన ఆ సహజ తైలం అంతమై పోతే వారికి ఎన్నో రకాల చర్మవ్యాధులు వస్తాయి. ఈ సహజతైలం ఎప్పటికీ చెరిగిపోకూడదు. ఈ సోడియం హైడ్రాక్సైడ్ చేసే పని ఏమిటంటే మన శరీరానికి చెందిన ఈ సహజ సిద్దమైన తైలాన్ని అంతం చేస్తుంది. దానితో ఏమి జరుగుతుంది. చర్మం గరుకుగా మారుతుంది. మేము సబ్బును ఉపయోగించి స్నానం చేసి 10 నిమిషాల తరువాత గోరుతో చర్మంపైన ఒక గీతగీసి చూడండి. మీకు తెల్లటి గీత స్పష్టంగా కనిపిస్తుంది. ఇక చలికాలంలో సబ్బును రుద్దుకుంటే ముఖం అంతా తెల్లగా పొడి బారినట్లుగా ఉంటుంది. ఎందుకంటే ఆ సబ్బులోని కాస్టిక్‌సోడా సోడియం హైడ్రాక్సైడ్ చర్మంపైన తైలాన్ని పూర్తిగా తొలగించి వేస్తుంది. అలా జరగడం చర్మానికి ప్రమాదకరం అందుకే ఎప్పుడూ సబ్బును వుపయోగించకండి. ఇక చలికాలంలో అయితే అస్సలు ఉపయోగించకండి. లేకుంటే ఏమి చేయవలసి వస్తుంది. ముందు సబ్బు రుద్దుకుంటారు. దానితో చర్మం నునుపు పోయి గరుకుగా మారుతుంది. ఆ పైన ఇంకో కోల్డ్ క్రీమ్ తెచ్చుకుంటారు. మళ్ళీ చర్మానికి నూనెను అందివ్వటానికి అవికాక రకరకాల తైలాలను ఉపయోగిస్తూ ఉంటారు. అవి అన్నీ మన చర్మానికి హానికరమే.

మరి దేనితో స్నానం చెయ్యాలి. అంటే స్నానం చెయ్యటానికి అత్యుత్తమ పద్ధతి శనగపిండిని ఉపయోగించడం, పాలమీగడను వాడడం, మీ ఇళ్ళల్లోని శనగపిండిని తీసుకుని దానిలో పచ్చిపాలను కలపండి. దానిని ఒక పేస్ట్‌లా

తయారుచెయ్యండి. దానిని మీ శరీరానికి పట్టించండి. తరువాత నీటితోస్నానం చెయ్యండి. ఒళ్ళంతా శుభ్రంగా తయారవుతుంది రెండవ పద్ధతి. ముల్తానీ మట్టి అని ఉంటుంది. దానిని తీసుకోండి. దానిని నీటిలో నానబెట్టండి. నీటిలో నాని అది మెత్తగా తయారవుతుంది. సబ్బును ఉపయోగించినట్లుగానే దానిని ఉపయోగించండి. ఎంతో మంచిది మూడవ పద్ధతి ఎర్ర కందిపప్పు దొరుకుతుంది. దానిని తీసుకుని పిండి చేయించండి. దీనిలో పచ్చిపాలను కలిపి స్నానం చెయ్యండి. ఇది అత్యుత్తమ నాణ్యత కలిగినది. మీచర్మం ఎప్పటికీ గరుకుగా కాదు. ఇక చలికాలంలో అయితే ఎర్రకందిపప్పులో పచ్చిపాలను ఉపయోగించి స్నానం చేస్తున్నట్లయితే మీ చర్మం ఎప్పటికీ పగలదు. మీ పెదవులు పగలటం కూడా జరుగదు. చర్మంపై ఎప్పటికీ గరుకుతనం రాదు. కనుక ఇలాంటి వాటిని ఉపయోగించండి.

దీనివలన కలిగే ప్రయోజనం విదేశీ కంపెనీలకు డబ్బులు పోవడం ఆగిపోతుంది. ప్రస్తుతం ఈ విదేశీ కంపెనీలు ఎంత డబ్బును సంపాదిస్తున్నాయో తెలుసా జాన్సన్ అండ్ జాన్సన్ అనే అమెరికాకు చెందిన విదేశీ కంపెనీ ఈ కంపెనీ 50 గ్రాముల సబ్బును 30 రూపాయిలకు అమ్ముతుంది. అంటే 100 గ్రాములు 60 రూపాయలు కిలో 600 రూపాయలు. మీరు పరిశీలించండి. 600 రూపాయలకు కిలో సబ్బు దొరుకుతుంది. జీడిపప్పుతో చేసిన బర్ఫీ మిఠాయి కిలో రెండు వందల రూపాయలకు దొరుకుతుంది. మరి సబ్బు కిలో 600 రూపాయలు. ఈ రెండింటిలోనూ ఏది ఎక్కువ విలువైనది. మనం దేనిని కొనాలి. జీడిపప్పుతో చేసిన మిఠాయి తినడం వలన కొంచెం శక్తి వస్తుంది. ఆ సబ్బుతో ఏమి వస్తుంది. దానిని తిననుకూడా తినలేం పైగా శరీరానికి హాని అందుకే ఈ సబ్బులను ఎప్పుడూ కొనకండి. మీరు ఎప్పుడూ లైఫ్ బాయ్‌కానీ, లక్స్‌కానీ లిరిల్ కానీ, రెక్సోనా కానీ, పియర్స్ కానీ, జాన్స్ అండ్ జాన్సన్ కానీ, సిబాకాయే కానీ, పామోలివ్ కానీ డొకానీ, ఏ సబ్బునూ ఎప్పుడూ కొనకండి.

ఒక్కోసారి టీవీల్లోని ప్రకటనలు మనల్ని పూర్తిగా మూర్ఖులనిగా చేయటానికే ఉంటాయి. ఒక సబ్బుకు చెందిన వ్యాపార ప్రకటనలు వస్తుంది. ఆ సబ్బు పాలతో తయారయ్యింది అని చెప్తారు. మీరే చూసి వుంటారు కదా **మీరు ఒక**

నిజం తెలుసుకోండి. ప్రపంచంలో ఏ సబ్బు పాల తోటి తయారుకాదు సబ్బులన్నీ కాస్టిక్‌సోడాతోనే తయారవుతాయి. మనల్ని ఈ ప్రకటనలు ఎంతగా మూర్ఖులను చేసాయో చూడండి. మనం ఎంతో డబ్బును పెట్టి పాలతో తయారయినదిగా చెప్పబడే ఆ సబ్బును తెచ్చుకుని దానితో స్నానం చేస్తాం. దానికి బదులునేరుగా పాలతోనే స్నానం చెయ్యవచ్చును కదా. అది ఎలా అంటే మీరెప్పుడైనా భగవంతుని ప్రతిమను సబ్బుతో స్నానం చేయించడం చూశారా భగవంతుని ప్రతిమకు అభిషేకం ఎలా చేస్తారు. పాలతోనే చేస్తారు. ఆ పైన నీళ్ళతో చేస్తారు కదా మరి భగవంతుడే పాలతో స్నానం చేయగలిగినప్పుడు మీరు ఎందుకు చెయ్యలేరు. పాలతో స్నానం ఎలా చేయాలి అంటారేమో పాలతో స్నానం చేసే పద్ధతి చాలా సులభం. పచ్చి పాలు తీసుకోండి. మరిగిన పాలు వద్దు అందులో నిమ్మరసం పిండండి. తరువాత ఒక శుభ్రమైన వస్త్రం ఒకటి తీసుకుని ఆ పాలలో ముంచి ఒంటిపై తేలికగా మర్దనా చేయాలి. అలా చేయడం వలన మీ ఒంటి మీది మాలిన్యం అంతా ఆ బట్టకు అంటుకుని తుడుచుకుని పోతుంది. ఇది పాలతో స్నానం చేసే పద్ధతి. అందరూ ఇలా చేస్తే వందల కోట్ల జాతీయ ఆదాయాన్ని రక్షించుకోగలుగుతాం.

మీరు ఇప్పుడు గ్రహిస్తున్న విషయాలను మేమే ఇతర కుటుంబసభ్యులకు కూడా చెప్పాలి. మీ ఇళ్ళకు సబ్బులు రాకూడదు. ఎవ్వరూ సబ్బుతో స్నానం చెయ్యకూడదు. మరో విషయం బట్టలను ఉతకటానికి ఎప్పుడూ రిన్‌ను కొనకండి. ఏరియల్‌ను కొనకండి. సర్ఫ్‌ను కొనకండి. ఇవన్నీ డిటర్జంట్‌లు, డిటర్జంట్‌లను కొనకండి. మరి ఏమి కొనాలి. మనదేశంలో ఒక సబ్బు తయారవుతుంది. దానిని ఆయిల్ కేక్ అంటారు. చూడటానికి అంత అందంగా కనిపించదు కానీ నాణ్యతతో మాత్రం అదే అన్నింటికన్నా మంచిది దానిలో ఉన్న నాణ్యత ఏమిటంటే దానితో బట్టలను ఉతకటం వలన ఎప్పటికీ చేతులకు ఏ విధమైన హానీ జరుగదు. మరొక ప్రయోజనం ఆ సబ్బును ఉపయోగించటం వలన నీరు వ్యర్థం కాదు. డిటర్జంట్‌తో బట్టలను ఉతకటం వలన ఎంత నీరు వ్యర్థం అవుతుంది. మరి ప్రస్తుతం మనదేశంలో నీటి సమస్య గురించి. అందరికీ తెలిసినదే. భారతదేశంలో

రెండు లక్షల గ్రామాలలో త్రాగటానికి కూడా నీళ్ళు లేవు. మనం ప్రతినీటి బొట్టును ఆదాచేసుకోవాలి. ఒక ప్రక్క రెండు లక్షల గ్రామాలలో నీళ్లు లేక అలమటిస్తూ ఉంటే మరో ప్రక్క మనం బట్టలు ఉతకటానికి నీటిని ధారాళంగా ఉపయోగిస్తూ వ్యర్థం చేస్తున్నా మంటే ఎంత పెద్దపొరబాటు చేస్తున్నామో అర్థం చేసుకోండి. నీరు సాధ్యమైనంత తక్కువగా ఖర్చుకావాలంటే మీరు ఈ ఆయిల్ కేక్‌ను కొని తెచ్చుకోండి. దేశవాళీ ఉత్పత్తులు అమ్మే చోట ఈ కేక్ దొరుకుతుంది. దీనిని ఉపయోగించటం వలన నీరు ఆదా అవుతుంది. దేశసంపద ఆదా అవుతుంది.

ఇలా మనం దైనందిన జీవితంలో ఉపయోగించే ఎన్నో వస్తువులు మీరు ఎప్పుడూ స్వదేశీ వస్తువులను కొనండి. విదేశీ వస్తువుల జోలికే వెళ్ళకండి. మరి మీరు అనుకోవచ్చు. ఏది స్వదేశీ ఏది విదేశీ అనేది. మాకు తెలిసేది ఎలా అని అది మీరు ఎప్పటికప్పుడు గమనించి తెలుసుకోండి. అంతేకాక మీరు సాధ్యమైనంత ఎక్కువ మందికి ఈ స్వదేశీ ఉద్యమం గురించి తెలియజేయండి. భరతమాత ముద్దుబిడ్డలుగా అవ్వండి.


ఇక మరొక విషయం ఒకనాడు భారతీయ శాస్త్రజ్ఞులు ఐదు పరమాణు పరీక్షలు చేసినందుకుగాను అమెరికా మనదేశంపై ఆంక్షలు విధించినది కానీ అమెరికా శాస్త్రజ్ఞులు ఒక వెయ్యి నాలుగు వందల సార్లు పరమాణు పరీక్షలు జరిపారు. మరి ఎవరు ఎవరిపైన ఆంక్షలు విధించాలి. పైగా మనం చేసినది అణు పరీక్షలు మాత్రమే. అమెరికా ఏకంగా అణుబాంబు అనేది తయారు చేసింది. అంతేకాదు ఆ బాంబులను ప్రయోగించింది కూడా 1945 ఆగష్టు 6వ తేదీన జపాన్‌లోని హిరోషిమా నగరం పైన అదే సంవత్సరం ఆగష్టు 9వ తేదీన జపాన్‌లోని నాగసాకీ నగరం పైన అమెరికా అణుబాంబులను ప్రయోగించినది. దానివల్ల లక్షలమంది జపాన్‌దేశీయులు చనిపోయారు. ఆ తరువాత కాలంలో ఈ అమెరికా 1960లో వియత్నాంపై ఎన్నో బాంబులు వేసింది. ఆక్రమంలో 15 లక్షల మంది వియత్నాం ప్రజలు చనిపోయారు. 1970 వ దశకంలో కొరియాపై బాంబులు వేసింది. అందులో ఎన్నో లక్షల మంది చనిపోయారు. 1980వ దశకంలో ఇదే అమెరికా ఇరాన్, ఇరాక్‌లపై బాంబులు వేయడంలో 80 లక్షలమంది చనిపోయారు. అలాగే సూడాన్ పైన ఆఫ్ఘనిస్తాన్ పైన ఇలా ఎన్నో దేశాలపై బాంబులు వేసి

లక్షల కోట్లాదిమంది మృత్యువుకు కారణమైన అమెరికా. ప్రపంచంలోని దేశాలన్నింటిలో కల్లా నీచమైన దేశం, మోసపూరితమైన దేశం, అటువంటి దారుణమైన దేశానికి బుద్ధి చెప్పాలంటే ప్రభుత్వం ఏమి చేసినా చేయలేకపోయిన మన పరిధిలో మనం ఎంత చేయగలం. అందులో భాగంగా మనదేశంలో పనిచేస్తున్న అమెరికా కంపెనీల ఉత్పత్తులను మనం కొనుగోలు చేయకపోతే మనదేశం నుంచి లాభాల రూపంలో ధనం ఆ దేశానికి వెళ్ళదు. అందుకు గాను మనం ఏమి చెయ్యాలి.

మనం మొట్టమొదటగా ఈ పెప్సీ కోలాను త్రాగటం మానివేయాలి. ఇది అమెరికా కంపెనీకి చెందినది అలాగే కోకోకోలా గూడా త్రాగకూడదు. ఇదీ అమెరికా కంపెనీయే ఇంకా, థమ్స్ అప్ కూడా త్రాగకూడదు. థమ్స్ అప్, మెరిండా, లింకా, సిట్రా, కోక్, పెప్సీ, మేంగో ఫ్రూటీ కూడా త్రాగకూడదు. ఇవన్నీ అమెరికా కంపెనీలకు చెందినవే. ఇవి త్రాగడం మానివేయమనడానికి కారణం, ఇవి అన్నీ అమెరికా కంపెనీలకు చెందినవి అవ్వడం మాత్రమే కాదు. ప్రమాదకరమైన అమెరికా దేశానికి మనదేశం నుంచి డబ్బు వెళ్ళకూడదు. అన్న కారణం ఒక్కటే కాదు. ఈ శీతల పానీయాల ద్వారా మనం ఎంత డబ్బును అమెరికా ముట్ట జెప్పుకుంటున్నామో తెలుసా ఈ పెప్సీకోలా తయారవటానికి అయ్యే ఖర్చు 70 పైసలు దాని అమ్మకం ధర 10 రూపాయలు మీరు ఒక్క బాటిల్ కొన్నారంటే ఎంత డబ్బు వెళ్ళిపోతుందో చూడండి. ఇలా ఒక కోటి బాటిళ్ళు త్రాగితే ఎంత డబ్బు వెళుతుంది. అందుకే వాటిని ఎప్పుడూ కొనకూడదు. ఈ శీతల పానీయాలు కొనకూడదు అనటానికి అంతకంటే ముఖ్యమైన మరొక కారణం.

ఈ శీతల పానీయాలు అన్నింటిలోనూ కార్బన్ డైయాక్సైడ్ అనే ఒకవిషయవాయువు వుంటుంది. మరి మనం కార్బన్ డైయాక్సైడ్ ను త్రాగవచ్చా విజ్ఞానశాస్త్రం కార్బన్ డయాక్సైడ్‌ను బయటకు వదలాలి అని చెబుతుంది. మరి ఈశీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్)ను త్రాగాలా వద్దా. ఏమాత్రం త్రాగకూడదు. కార్బన్ డయాక్సైడ్ విషవాయువు మాత్రమే కాదు. అందులో సోడియం క్లోటామేట్ అనే విషపదార్థం కూడా ఉంటుంది. పొటాషియం సార్బేట్ అనే విషపదార్థం కూడా ఉన్నది. లేడ్‌ఎసిటేట్ అనే విషపదార్థం కూడా ఉన్నది.

ప్రామిటేటడ్ విజిటబుల్ అనే విషపదార్థం కూడా ఉన్నది. ఇక అన్నింటికంటే ప్రమాదకరమైన విషపదార్థం, మిథైల్ బెంజిల్ ఉన్నది. అది క్యాన్సర్ కారకం. అందుకే ఎప్పుడూ ఈ కూల్‌డ్రింక్స్ త్రాగకండి, క్యాన్సర్ రావచ్చు. మరొకరోగం వచ్చే అవకాశం కూడా ఉంది. మళ్ళీ మళ్ళీ ఈ కూల్‌డ్రింక్స్ త్రాగుతూ ఉంటే అందులోని విషపదార్థాలు క్రమక్రమంగా శరీరంలోకి చేరుతూ ఉంటాయి మనశరీరంలో. ఈ విషపదార్థాలను వేరు చేసే శరీరం బయటకు పంపించేపని మూత్రపిండాలు చేస్తాయి. ఈ విషాన్ని తొలగించి తొలగించి ఒక దశలలో ఈ మూత్రపిండాలు కిడ్నీలు పనికిరాకుండా పోతాయి. మీరు ఎప్పుడైనా హాస్పిటల్స్‌కు వెళ్ళి ఈ మూత్రపిండాలు పాడైపోయిన రోగులను చూశారా, శరీరంలోని రక్తాన్ని వెలికి తీసి శుభ్రం చేసి మరలా శరీరంలోకి ఎక్కించవలసి వుంటుంది. రోజూ ఎనిమిది గంటల వరకు డయాలిసిస్ చేయించుకోవలసి వుంటుంది. ఎంతో దారుణమైన వేదనకు గురి అవుతూ వుంటారు. అందుకే ఎప్పుడూ ఈ సీతల పానీయాలు (కూల్‌డ్రింక్స్) ను త్రాగకండి. కిడ్నీలు పాడైపోయే ప్రమాదం ఉన్నది.



కూల్‌డ్రింక్స్ కంపెనీల వలన నీరు లేక ఎండిపోతున్న భూమి

ఇక ఇవి త్రాగకుండా ఉండటానికి మరొక కారణం. మనదేశంలో రెండు లక్షల గ్రామాలలో త్రాగటానికి నీరు లేదు. కోట్లమందికి త్రాగునీరు లభించుటలేదు. మనదేశంలోనే ఒక ప్రక్క కోట్ల మంది త్రాగునీరు లేక అలమటిస్తూ వుంటే మరో

ప్రక్క మనం ఈ పెప్సీకోలాలు త్రాగటం ఎంతవరకూ సమంజసం. అందుకే మీరెప్పుడు అవి త్రాగకండి మీరు ఎవరి చేతా త్రాగించకండి. మీ ఇంటికి ఎవరైనా అతిధులు వస్తే కొబ్బరినీళ్ళు, బత్తాయిరసం, కమలాపండురసం, చెరకురసం, లేదా మామిడిపండ్ల రసం లేదా ఆవుపాలు. ఇవి ఏవే దొరకకపోతే ఇంట్లో మట్టికుండ ఉంటుంది కదా. అందులోని నీరు త్రాగండి. అతిధులకూ త్రాగించండి. అందుకే మనదేశానికి ఆర్థికంగానూ, ఆరోగ్యపరంగానూ దెబ్బతీస్తున్న ఈ పెప్సీకోలాలను మనమూ త్రాగకూడదు. ఇతరుల చేతా త్రాగించకూడదు. మనము ఇతరులకు ఈ వాస్తవాలను తెలియజేయాలి. ఎప్పుడూ విదేశీ వస్తువులను కొనకండి. స్వదేశీ వస్తువులను మాత్రమే కొని వాడండి.


1905లో లోకమాన్యతిలక్ గారు చేసిన పని ఇదే. ఇక గణపతి ఉత్సవాల కోసం స్థాపించిన ఈ మండళ్ళలోని సభ్యులు ఈ విషయాలను ఎంతో విస్తృతంగా ప్రచారం చేశారు. మీరు కూడా వినాయక ఉత్సవాలను జరుపుకునేటట్లయితే ఈ స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళండి. మనం ఉన్నచోటనే సాధ్యమైనంత ఎక్కువమందికి మనం ఈ వాస్తవాలను తెలియచేయాలి. మీరు ఈ విషయాలను రోజుకు ఒక్కరికైనా చెప్పగలిగితే సంవత్సరానికి 365 మందికి చెప్పినట్లవుతుంది. వారు వారికి తెలిసిన వారికీ చెపుతారు. ఇలా వేలాదిమందికి ఈ సత్యాలు బోధపడతాయి. క్రమక్రమంగా దేశమంతటా విస్తరిస్తుంది. నేడు మనం ఈ స్వదేశీ ఉద్యమాన్ని ఎంతో ఉధృతంగా ముందుకు తీసుకువెళ్ళవలసి వుంది. ఇలా చెయ్యటానికి మాకు సమయం దొరకదు అనుకునేవారికి ఈ అత్యవసర విషయానికి మీకు సమయం దొరకాలంటే మీరు టి.వి.లు చూడటం మానివేయండి. ఈ టి.వి.చూడటం వలన ప్రధానమైన నష్టం ఏమిటంటే మనకు ఏదీ ఆలోచించే అవకాశం ఉండదు. ఏది మంచిదో ఏది మంచిది కాదో విచారణ చేసే సమయం ఉండదు. ఇది అత్యంత ప్రమాదకరం. అలాగే మనం ఏదైనా పుస్తకం చదువుతూ ఉంటే పుస్తకం చదువుతూ చదువుతూ మధ్యలో ఆలోచిస్తూ ఉంటాం. కానీ టి.వీ.చూసే సమయంలో అలా జరగదు.

మనం ఏ పని చేసేటప్పుడయినా ఇంకో విషయాన్ని ఆలోచిస్తూ వుంటాం. ఇంకా ఒక్కసారి నిద్రపోతూ కూడా ఆలోచిస్తూ ఉంటాం. ఆ ఆలోచనలను

అనుసరించే మనకు కలలు కూడా వస్తూ వుంటాయి. ఇలా ఆలోచించే ప్రక్రియ రోజులో ఏ సమయంలోనూ ఆగదు. కేవలం టి.వి. చూసేటప్పుడు మాత్రమే ఆ ఆలోచించే ప్రక్రియ స్థంభించిపోతుంది. ఇక అందరూ శాస్త్రజ్ఞులు. వైద్యులు చెప్పేది ఏమిటంటే వ్యక్తినిర్మాణాత్మకముగా ఆలోచించటం మానివేశారంటే ఇక తాను పిచ్చివాడయిపోతాడు. అంటే మీరు ఎంతసేపయితే టి.వి.చూస్తారో అంతసేపు మీరు ఉన్మత్తులై ఉన్నట్లే ఇద్దరు పిచ్చివాళ్ళు ఒకే దగ్గర ఉన్నప్పుడు వారు పరస్పరం మాట్లాడుకోరు అంటూ ఉంటారు టి.వి. ఎలాగో పిచ్చిదే. టి.వి.ని ఈడియట్ బాక్స్ అని అంటారు. ఒక్కసారి ఈ టి.వి.చెబుతుంది. లైభాయ్ ఎక్కడ ఉందో ఆరోగ్యం అక్కడ ఉంది అని. ఇప్పుడు మీరు చెప్పండి. ఆరోగ్యం లైఫ్‌భాయ్ నుంచి వస్తుందా నిజంగా వచ్చేటట్లయితే మీరు భోజనం చేయడం మానివేయండి. అది ఆరోగ్యాన్ని ఇచ్చేదయితే దాన్నే తినచూడండి. ఆరోగ్యం వస్తుందా ఏమిటి ఈ పిచ్చి, ఆరోగ్యం ఎప్పుడూ లైఫ్‌బాయ్‌తోరాదు. అంతేకాదు ఇది మనల్ని ఎంత పిచ్చివారిని చేస్తుంది అంటే. ఒక క్రీడాకారుడు ఉంటాడు. అతడికి ఫుట్‌బాల్ ఆడటం సక్రమంగా రాదు. కానీ లైఫ్‌బాయ్ వంటికి పట్టించుకుని వెళ్ళేసరికి తాను గోల్ కొట్టకుండా తిరిగిరాడు. అంటే దీని అర్థం ఏ క్రీడాకారుడైనా లైఫ్‌బాయ్ రుద్దుకుని మైదానంలో అడుగుపెట్టాడంటే ఇక విజృంభించేస్తాడనే లైఫ్‌బాయ్ రుద్దుకోవటం వలననే ఒక వ్యక్తి ఇంత గొప్ప ఆటగాడిగా మారిపోయినట్లయితే మరి భారతీయ ఫుట్‌బాల్ జట్టు ఇప్పటికి ఒకసారి కూడా ప్రపంచకప్పు ఎందుకు గెలవలేకపోయింది. అందుకే ఇది టి.వి.కాదు అది ఒక పిచ్చి పెట్టె.

మరొక విషయం ఏమిటంటే ఐరోపాదేశాలలో లైఫ్‌బాయ్ అమ్ముడుపోతూ ఉంటుంది. అక్కడ దీనిని కుక్కలను స్నానం చేయించటానికి ఉపయోగిస్తారు. అక్కడ దీనిని కార్బాలిక్ సోప్ అంటారు. ఇంకా దీనిని గుర్రాలను కూడా స్నానం చేయించటానికి ఉపయోగిస్తారు. కుక్కలను గుర్రాలను కడిగే సబ్బులతో మనం స్నానం చేస్తూ ఉన్నాం. మరి మనం పిచ్చివాళ్ళమా కాదా మనకి ఈ పిచ్చిని అంటించినది ఎవరు ? టి.వి. చూసి చూసి కదా ఇలా పిచ్చివాళ్ళమయ్యింది. అందుకే ఈ పిచ్చి టి.వి. మనందర్ని పిచ్చివాళ్ళను చేస్తుంది. అందుకే టి.వి. చూడటం ఆపండి. ఒక్కోసారి టి.వి.లో ఒక పిల్లవాడు వస్తాడు. అతను అంటాడు. ఐయామ్ ఏ కాంప్లాన్ బాయ్ తరువాత మరొక పాపవచ్చి ఐయామ్ ఏ కాంప్లాన్

గర్ల్ అంటుంది. అంటే దీని అర్థం ఏమిటి నేను కాంప్లాన్ బాబుని. నేను కాంప్లాన్ బిడ్డని అనే కదా. **కాంప్లాన్ అంటే ఒకరేకు డబ్బా.** ఒకరేకు డబ్బాకు కొడుకులు, కూతుర్లు పుడతారా? ఇప్పుడు మీరే చెప్పండి. ఇది ఈడియట్ బాక్స్ అవునా కాదా, కొందరు చెబుతుంటారు రాజీవ్‌భాయ్ మా పిల్లలు మామాట వినడం లేదు అని మీరే ఏదైనా నచ్చచెప్పండి అని. అప్పుడు నేను అంటాను. వీరు మీ పిల్లలు ఎందుకు అవుతారు. వీళ్ళు కాంప్లాన్ పిల్లలు కదా అని, ఇక మన పిచ్చి గురించి చెప్పవలసినది ఏముంది ? మనం రోజూ ఇదే చూస్తూ వుంటాం. కాంప్లాన్, బూస్ట్, బోర్నవిటా, హార్లిక్స్, ప్రోటీనెక్స్, వీటి వ్యాపార ప్రకటనలు చూసి చూసి అవి నిజమే అనుకుని వాటిని కొని మన ఇంటికి తెచ్చుకుంటూ ఉంటాం. అవి త్రాగడం మొదలు పెడతాం. డబ్బాలు డబ్బాలు త్రాగుతాం కానీ శక్తిమాత్రం రాదు. వాటిలో ఏదైనా శక్తి ఉంటే కదా మనకి రావటానికి. మన డబ్బు నాశనం అవుతుంది. మనం వెర్రివాళ్ళం అవుతాం.



ఐరోపా దేశాలలోని వారు లైఫ్‌బాయ్ సబ్బు ను తమ పెంపుడు కుక్కలను కడగడానికి ఉపయోగిస్తారు

మీకు నిజంగా శక్తి కావాలంటే పాలతో అరటిపండు తినండి. ఇది ఎంతో శక్తినిస్తుంది. ఇందుకు ఉదాహరణ ఒక గొప్ప టెన్నీస్ క్రీడాకారుడు ఉన్నాడు. బోరిస్ బెక్కర్. తనను ఎప్పుడైనా గమనించండి. తను ఎప్పుడూ అరటిపండు తింటూ ఉంటాడు. బోరిస్ బెక్కర్ ఆడినప్పుడు మీరు పరిశీలిస్తే ఆటమధ్యలో ఎప్పుడూ అరటిపండ్లే తింటూ ఉంటాడు. తన సర్వీస్ స్పీడ్ ఎంతో తెలుసా? గంటకు 140 మైళ్ళ వేగంతో బంతి దూసుకుపోతుంది. ఒకసారి తను ఇంటర్వ్యూలో తెలియజేశాడు. మీకు ఇంతశక్తి ఎక్కడి నుంచి వస్తుంది. అంటే తను అరటిపండు

తినడం వలన అని చెప్పాడు. భోజనం కంటే ఎక్కువగా తను అరటిపండ్లనే తింటాడు. అందుకే మీ పిల్లలకు పాలతో పాటు అరటిపండును తినిపించండి. ఈ ఈడియట్ బాక్స్‌ను కట్టిపెట్టండి. ఈ ఈడియట్ బాక్స్‌లో మీకెప్పుడైనా అరటిపండును తినండి అని వ్యాపార ప్రకటన వస్తుందా, రాదు.

అలాగే రోటోమేక్స్ అనే ఒక పెన్నుకు సంబంధించిన ఒక ప్రకటన వస్తుంది. దానిలో చెబుతాడు. రాస్తూ రాస్తూనే అన్ని పనులూ అయిపోతాయని. అలాగే, ఫెయిర్ అండ్ లవ్‌లీ. చర్మాన్ని తెల్లబరిచే క్రీమ్ ఫెయిర్ అండ్ లవ్‌లీ పట్టించడం వల్లనే అందరూ తెల్లగా అయిపోయేటట్లయితే ఇక మన దక్షిణ భారతంలో ఒక్కరు కూడా నల్లవాళ్ళు ఉండేవారు కాదు. ప్రపంచంలో నల్లవాళ్ళని తెల్లగా మార్చే క్రీమ్ ఎక్కడా. ఏదీ తయారుకాలేదు. క్రీమ్‌లతో అందం రాదు. భగవంతుడు మనందరినీ చక్కగా తయారుచేశాడు. ఈ టి.వి.యే మనల్ని తప్పుత్రోవపట్టిస్తూ ఉంటుంది. అందుకే దీనికి మనం దూరంగా ఉండాలి. ఈ టెలివిజన్ కేవలం మూర్ఖమైనదే కాదు. ఎంతో చెడును కూడా ప్రచారం చేస్తూ ఉంటుంది. **ఒక వ్యక్తి బాడీస్ప్రే కొట్టుకున్నందుకు ఆడవాళ్ళందరూ వెర్రెక్కి వారి వెంబడి పడట్టు చూపిస్తారు. అంటే మన మహిళలను ఎంతగా చులకన చేసి చూపెడుతున్నారో చూడండి.** అంతకంటే అవమానం మన స్త్రీలకు మరొకటి ఉండదు. అందుకే టి.వి. చూడటం మానండి. పిల్లలు అతిగా టి.వి.ని చూడటం వలన ఎలా అవుతారంటే ఔరంగాబాద్ సమీపంలో గంగాపూర్ గ్రామంలో ఒక వ్యక్తి ఉన్నాడు. అతనికి సంవత్సరంన్నర వయసున్న కొడుకు ఉన్నాడు. ఆ పిల్లవాడు రోజంతా టి.వి. చూస్తూ వుంటాడు. ఆ పిల్లవాడికి పాలు త్రాపించాలన్నా టి.వి.కావాలి. అన్నం తినిపించాలనా టి.వి.కావాలి. ఇక తన ఏడుపును ఆపాలన్నా టి.వి.కావాలి. ఒకటిన్నర సంవత్సరంలోనే అతను టి.వి.కి అంత పిచ్చివాడు అయితే ఇక పెద్దయ్యే సరికి ఎలా తయారవుతారో ఆలోచించండి. మరొక చోట పదకొండు ఏళ్ళపసివాడు ఉన్నాడు. అతడు టెలివిజన్‌లో శక్తిమాన్ సీరియల్ చూసేవాడు. అది ఎన్నిసార్లు వస్తే అన్నిసార్లు చూశాడు. ఒకసారి ఆ పిల్లవాడి మనసుపై ఎలాంటి విచిత్రమైన పరిస్థితి ఆవరించినది అంటే తను డాబాపైకి ఎక్కి ఉన్న పాటున గిరగిర తిరుగుతూ కిందకు దూకేసాడు టి.వి.లో శక్తిమాన్

దూకే విధంగా దాంతో అతని రెండు కాళ్ళు విరిగిపోయాయి. తాను శాశ్వతంగా వికలాంగుడు అయిపోయాడు. ఆపద కొండు ఏళ్ళ విద్యార్థి తమ పాఠశాలలోనే ఉత్తమ విద్యార్థిగా పేరున్నవాడు అయితే తను టి.వి.చూసి చూసి ఎంతగా పిచ్చివాడయ్యాడంటే మేడమీదనుంచి క్రిందకి దూకేశాడు. అలాగే అహ్మదాబాద్‌లో ఏడేళ్ళపాప ఒకటిన్నర సంవత్సరమున్న తన తమ్ముడిని వాషింగ్‌మెషిన్‌లో వేసేసింది. ఎందుకంటే వాషింగ్‌మెషిన్‌లో ఏదివేసినా అది శుభ్రంగా తయారవుతుంది అనే తను అనుకున్నది. తన తమ్ముడు కొద్దిగా నల్లగా ఉండేవాడు. దానితో తన తమ్ముడిని వేసేసింది. అలాగే లక్నోలో ఒకసారి నాలుగున్నర ఏళ్ళపిల్లవాడు తన రెండు కాళ్ళకూ తాడుకట్టుకుని దూకాడు. తలపగిలి చనిపోయాడు. టి.వి. అతిగా చూసి చూసి జరిగేది ఇది.

అమెరికాలో టి.వి.చూసి చూసి రెండుకోట్ల మంది పిల్లలు మతిస్థిమితం కోల్పోయారు. అక్కడ వాషింగ్‌టన్‌లోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు రైఫిల్‌ను ఉపయోగించి ఐదుగురుతోటి విద్యార్థులను హతమార్చారు. వాళ్ళను రక్షించడానికి వచ్చిన టీచర్‌పైన కూడా కాల్పులు జరిపారు. వాళ్ళవయస్సు ఎంత అంటే, 13 సంవత్సరాలు అలాగే మరో పిల్లవాడి వయస్సు 11 సంవత్సరాలు పోలీసులు పిల్లలిద్దర్నీ పట్టుకెళ్ళారు. జైల్లో పెట్టారు. మీరు ఇలా ఎందుకు చేశారు. అని ఆ పిల్లల్ని అడిగితే మేము రోజూ టి.వి.లో చూసేది ఇదే కనుక ఇలాగే చేశాం అని చెప్పారు. ఇలా టి.వి. చూసి చూసి ఎంతగా పిచ్చివాళ్ళయిపోతున్నారో చూడండి. ఇక ఐరోపా ఖండానికి చెందిన పిల్లలయితే మరింత ఉన్మత్తులుగా తయారవుతున్నారు. టి.వి.చూసి ఎవ్వరూ తమ పిల్లలను పిచ్చివాళ్ళు అవ్వాలని అనుకోరు కదా. అందుకే మీ పిల్లలను టి.వి.లు అతిగా చూడనివ్వకండి.


పిల్లలు, పెద్దలూ కలిసి టి.వి.చూడటానికి సిగ్గుపడే కార్యక్రమాలు ఎన్నో ప్రసారం అవుతూ ఉంటాయి. మనం ఎంతగా పిచ్చివాళ్ళం అయిపోయామంటే యువతీ యువకులైన మన పిల్లలతో కలిసి చూడకూడని ఎన్నో కార్యక్రమాలు మనం, సిగ్గువిడిచి చూస్తూ వున్నాం. ఆ పాటల కార్యక్రమాలలో ఎప్పుడూ వందేమాతర గీతం రానేరాదు. ఏనాడూ భగత్‌సింగ్ ప్రేమతో పాడుకునే మేరారంగ్‌దే బసంతి చోలా అనే పాటరాదు. విజయీ విశ్వతిరంగాప్యారా ఇటువంటి పాటలు

మన టి.వి.ల్లో రావు. మన టి.వి.ల్లో కనిపించే పాటలన్నీ చోళీకీ పీచేక్యాహై, ఏ చీస్ బడీ హేమస్త్ మస్త్, ఆతేకాఖండాలా ఇలా మన తల్లులూ, చెల్లెళ్ళ గౌరవాభిమానాలను మంటగలిపే పాటలు వస్తూ వుంటాయి. ఇలాంటివి నిరంతరం చూస్తూ వుంటే ఇక మన శీలం, మన గౌరవం, అభిమానం ఔన్నత్యాన్ని ఎలా పొందుతుంది. మన జీవిత విషయంలో గుర్తుంచుకోవలసిన సత్యం, మన ప్రవర్తన, మన శీలము ఉన్నతమైనవి కాకుంటే మన జీవితం వ్యర్థం. నేడు భారతదేశానికి శీలవంతులు సత్ప్రవర్తన కలిగినవారైన యువతీ యువకుల అవసరం ఎంతో వుంది. నేడు ఇంతటి దుష్ప్రవర్తన కలిగిన రాజకీయ నాయకులు అవినీతిపరులుగా, ఇంత ఎక్కువమంది ఉండటానికి కారణం తరతరాలుగా బోధించబడుతున్న సత్ప్రవర్తన శీలము అంతరించి పోవటం వల్లనే, మన ప్రవర్తన మనశీలము కూడా. అమితముగా పతనమైతే ఇక రాబోయే తరాలు పూర్తిగా నాశనమయిపోతాయి. అందుకే అతిగా టి.వి. చూడకండి.

ఇక టి.వి. చూడకుండా ఉండటానికి మరొక కారణం అందులో ప్రచారమయ్యే నీచాతి నీచమైన ధారావాహికలు. ప్రసారమయ్యే సీరియళ్ళు అన్నింటిలోనూ భార్యాభర్తల మధ్యగొడవలు, తండ్రీకొడుకుల మధ్య గొడువలు, తల్లీ కూతుళ్ళ మధ్య గొడవలు, ఇరుగుపొరుగుల మధ్య విభేదాలు వ్యాపార భాగస్వాముల మధ్య కక్ష్య సాధింపు చర్యలు. ఇవే కదా అంతా ఇటువంటి వాటి నుండి మనం నేర్చుకునేది ఏముంది ? అందుకే టి.వి.ని అతిగా చూడకండి సినిమాలు అతిగా చూడకండి. అందులోనివన్నీ వాస్తవాలు కాదు. మనదేశంలో నిజమైన హీరోలంటే. లోకమాన్య తిలక్ ఒక భగత్ సింగ్, ఒక ఉధమ్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్, ఇలాంటివారు కానీ సినిమాలో తెరమీద కనిపించేది ఎవరు? వీళ్ళు కేవలం డబ్బులు తీసుకుని నటించేవాళ్ళే, డబ్బులు తీసుకుని డాన్సులు చేసేవాళ్ళు, డబ్బులు తీసుకుని ఎంతటి నీచ కార్యాలనైనా చేసేవాళ్ళు, వీళ్ళని మీ హీరోలుగా గదులలో ఫోటోలు పెట్టుకుని ఆరాధించటం మానండి. వారి స్థానంలో మహోన్నతస్ఫూర్తి ప్రదాతలైన, లోకమాన్యతిలక్, భగత్‌సింగ్, ఝాన్సీ లక్ష్మీభాయ్, రాణీ దుర్గావతి ఉధమ్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ ఇటువంటి మహనీయుల ఫోటోలను ఉంచుకుని స్ఫూర్తిని పొందండి. డబ్బులు తీసుకుని నటించేవారి ఫోటోలను పెట్టుకోకండి. ఇందుకు మరొక కారణం కూడా ఉంది.

ఈ హీరోలు మన చేత విదేశీవస్తువులను వాడమని చెపుతుంటారు. విదేశీ వస్తువులకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేస్తుంటారు. పేరు మోసిన హీరోలు, హీరోయిన్‌లు విదేశీ వస్తువులను కొనమని మనకు చెబుతూ ఉంటారు. అలాగే ఎందరో హీరోలు, కోకోకోలా, పెప్సీ, థమ్స్ అప్ వంటి విదేశీ కూల్‌డ్రింక్స్‌ను వాడమని చెబుతూ ఉంటారు. ఒక ప్రక్క దేశమంతా ఏకమై స్వదేశీ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిన ఈ సమయంలో విదేశీ వస్తువులను కొనమని ఈ హీరోలు చెపుతున్నారు. వీరిని మనం బహిష్కరించాలి. అంటే వీరి సినిమాలను చూడకుండా ఉండటమే మరిజీవితంలో వినోదమే ఉండదేమో అనుకుంటారమో. జీవితంలో నిజమైన వినోదం ఈ అశ్లీల, అసంబద్ధమైన కార్యాలతో రాదు. ఉన్నతమైన భావాలతో ఉత్సాహంగా ముందుకేగుతూ.నేడు మనం తెలుసుకున్న సత్యాన్ని సాధ్యమైనంత ఎక్కువ మందికి తెలియజేయటమే నిజమైన ఆనందం తద్వారా ఈ స్వదేశీ ఉద్యమము ముందుకు వెళుతుంది. మీరు కూడా ఎంతో సంతోషంగా జీవించగలుగుతారు. మీకు వినోదం కావాలంటే మంచిగ్రంథాలను చదవండి. మహనీయులు జీవితగాథలను చదవండి, స్ఫూర్తిని పొందండి శాస్త్రీయ సంగీతం నేర్చుకోండి, మరేదైనా శాస్త్రీయమైన కళలు. నేర్చుకోండి మంచి అవగాహనను పొందండి. లేదా చిత్రకళను నేర్చుకోండి.ఇలా మనలో అణగారి ఉన్న కళలను శిక్షణతో మెరుగుపెట్టి బయటకు తేవటం మంచిది. ఉత్తములు సమర్థులు అయిన యువతతోటే ఇవన్నీ సాధించగలము. మనకు అందిన స్వాతంత్ర్యము పూర్తిగా చేజారిపోకుండా బాలగంగాధరతిలక్ మహాశయుడు బోధించిన స్వదేశీయత ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ప్రచారం చేద్దాం. వినాయక చవితి ఉత్సవాలను మనం భక్తితో జరుపుకోవాలని మనదేశం పట్ల, మన ధర్మం పట్ల, మన బాధ్యతను విస్మరించకుండా అడ్డంకులను తొలగించే ఆ వినాయకుడు మన అడ్డంకులను పూర్తిగా తొలగించాలని మానవ జీవితానికి సార్థకతను కలిగించాలని ఆ గణేషుని ప్రార్థిద్దాం.

"గణేష్ మహారాజ్‌కీ" జై



పెద్దతల	:	ఉన్నతమైన ఆలోచన
పెద్ద చెవులు	:	ఉన్నతంగా గ్రహించడం
చిన్న కళ్ళు	:	సూక్ష్మదృష్టి / ఏకాగ్రత
తొండము	:	మంచిని స్వీకరించడం
పెద్ద ఉదరము	:	మంచి చెడును జీర్ణించుకోవడం
పువ్వులు సమర్పించడం	:	ప్రపంచమంతా నీ పాదాల చెంత
అభయహస్తము	:	విజయం
జపమాల	:	లక్ష్యం వైపుకు మరల్చడం
గొడ్డలి	:	రుణ బంధాలను తెంచివెయ్యడం

రూపము, స్వరూపము

ఓం శ్రీ గణేశాయ నమః

ఇప్పుడు మనం ప్రతి సంవత్సరం జరుపుకునే గణపతి ఉత్సవాలలోనూ వినాయకుని ఆకృతిలోనూ నిగూఢమైన మన జీవితాలకు ఉపయోగించే నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక విశేషాలను అంతరార్థాలను తెలుసుకుందాం. ఔషధం రుచికరంగా ఉండదు. రుచికరంగా ఉండేవన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవిగా ఉండవు. అందుకే మన పెద్దలు ఔషధాలను రుచికరమైన పదార్థాలతోటి జోడించి పెట్టారు. జీవితానికి ఉపకరించి, జీవితానికి చేరువ చేసే ఈ సత్సంబంధాలు ఎన్నో ఉన్నాయి అయితే వాటిని ఏకధాటిగా వల్లెవేసుకుంటూ పోయినంతమాత్రాన ఎవ్వరూ ఆలకించరూ, అనుసరించరు అవే సందేశాలను కన్నులపండుగైన రూపాలతో, వినసొంపైన గీతాలతో హృదయరంజకములైన గానాలతో, గాథలతో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపే వేడుకలతో, పండుగలతో జోడిస్తే అందరూ ఆచరిస్తారు, అనుసరిస్తారు. ఐతే ఆ అద్భుతమైన రూపాలలోని, నిజస్వరూపాన్ని ఆ వేడుకల విధి విధానాలలోని అంతరార్థాలను గ్రహించకుండా ఆచరించడం వలన మన పెద్దలు మన కొరకే అందించిన పూర్తి ఫలాన్ని మనం అందుకోలేము. అందుకే మనం ఇప్పుడు వినాయకచవితి వేడుక వెనుక వాస్తవాలను గణేషుని మూర్తి అందించే స్ఫూర్తిని తెలుసుకుందాం.

ఉదయం నిదురలేచిన దగ్గర నుంచి మన ముందు మనం పూర్తి చేయవలసిన పనులు వుంటాయి. పరిష్కరించివలసిన సమస్యలు వుంటాయి. అధిగమించవలసిన అడ్డంకులు వుంటాయి. మన చుట్టూ పరిస్థితులలోని సామాజిక మైన కుటుంబపరమైన, ఆర్థికమైన ఇతరులతో సంబంధించిన సమస్యలు కర్తవ్యాలు అలాగే మన ఆరోగ్యానికి సంబంధించిన మానసికమైన చిక్కులను ఒక్కొక్కటిగా శక్తి కొద్దీ పరిష్కరించుకోవటానికి ప్రయత్నిస్తూ. మనం ఎంచుకున్న మార్గంలో ముందుకు పోతూ వుండటమే జీవితం. ఈ మానవజీవనశైలిని ప్రధానంగా రెండు భాగాలుగా విభజించింది, పరమాత్ముని వాణి అయిన వేదం. వేదం సూచించిన ఆరెండు మార్గాలే. ధార్మికమైన ప్రవృత్తి, జ్ఞానప్రదానమైన నివృత్తి

మొదటిది లౌకికం. రెండవది పారమార్థికం. ఇవి రెండూ పరస్పరం సంబంధం లేని వేర్వేరు మార్గాలు కావు.

ఒక రంగుల రాట్నం గిర గిర తిరుగుతూ ఉన్నది అనుకోండి దానిలో చుట్టూ తిరుగుతున్న భాగాలు ప్రవృత్తిని సూచిస్తే వాటికి ఆధారమై కదలకుండా మధ్యలో వున్న మూలస్థంభమే నివృత్తి, ప్రవృత్తిలో అంటే ధర్మమార్గంలో పరిపక్వత సాధిస్తే అదే నివృత్తికి అంటే భగవంతుని స్వరూప జ్ఞానానికి దారితీస్తుంది. స్వరూప జ్ఞానానికి యోగ్యత సంపాదించుకోవాలంటే ఫలాపేక్ష లేకుండా శ్రద్ధతో తత్పరతతో ధర్మాచరణ చేయాలి. జ్ఞానానికి అర్హత సాధించిన తరువాత పూర్తిగా అంతర్ముఖులమై సాధనలు ఆచరించాలి. పురోగమనాల్ని కాంక్షించే ప్రతి వ్యక్తి పయనం. ఈ రెండింటిలో ఏదో ఒక మార్గం గుండా సాగుతుంది. ఉన్నతిని సాధించటానికి ఒక లక్ష్యాన్ని స్థాపించుకుని ధర్మబద్ధమైన మార్గంలో ముందుకు పోతూ ఉంటాడు, మొదటి కోవకు చెందిన ధార్మికుడు. మరోప్రక్క భగవంతుడిని పొందటానికి సత్యాన్వేషియై భక్తి జ్ఞానయోగాలతో పురోగమిస్తూ వుంటాడు. ఆధ్యాతిక సాధకుడు, వీరి ఇరువురికి సరియైన దారి చూపే మహనీయులు కావాలి. మొదటి కోవకు చెందిన ధార్మికులకు, సజ్జనులకు దారి చూపే వ్యక్తి తాను ఉత్తమమైన ప్రవర్తన ఆదర్శవంతమైన జీవితం కలిగి ఇతరులకు కూడా ఆసన్మార్గంలో ముందుకు నడవటానికి స్ఫూర్తిని అందించగలిగే నాయకుడు.

ఇక రెండవ కోవకు చెందిన ముముక్షువులకు సాధకులకు దారిచూపే వ్యక్తి తాను ఈ విశ్వాధారమైన సంపూర్ణసత్యాన్ని తెలుసుకుని ఎంతో మెలకువతో, ప్రేమతో చాకచక్యముగా ఇతరులకు తెలియజెప్పకలిగే తత్వవేత్తగ లేదా గురువుగా అటు ఆ గొప్పనాయకుని లక్షణాలను ఇటు ఈ సద్గురువు లక్షణాలను సూచించే మూర్తి వినాయకుడు.

మనదేవుళ్ళు, దేవతలరూపాలన్నీ కొన్ని ఆదర్శవంతమైన, ఉన్నతమైన, ప్రత్యేకమైన గుర్తును సూచిస్తూ వుంటాయి. ఏఏ గుణాలను, ఆదర్శాలను ఆ మూర్తి ఆరూపం సూచిస్తూ ఉన్నదో వాటిని అనుసరించడమే ఆయా దేవతల దేవుళ్ళపట్ల నిజమైన ఆరాధన అవుతుంది. అదే మనజీవితానికి నిజంగా ప్రయోజనకరం అవుతుంది. ఇక గణపతిమూర్తి శిష్యులకు ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని

అనుగ్రహించే ఆచార్యుని లక్షణాలకు సమాజానికే ఆదర్శ ప్రాయమైన నాయకుని లక్షణాలకు ఎలా ప్రతీకగా నిలుస్తుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం. వినాయకుని పండుగ చవితినాడు, చతుర్థినాడు వస్తుంది. జాగ్రత్‌స్వప్న సుషుప్తులనే మూడు అవస్థలకు అతీతమై సాక్షియై ఆధారమై ఉన్న నాలుగవస్థితిని ఈ చవితి సూచిస్తుంది. అవస్థాత్రయ ప్రక్రియ ద్వారా ఆత్మతత్వాన్ని ఆవిష్కరింపజేసే మాండూక్యోపనిషత్తు ఈ నాల్గవ స్థితిని గురించి ఇలా అంటుంది. ప్రపంచమంతటినీ మనకంటే వేరుగా కాక తన స్వరూపము గానే దర్శించగలిగే ఆ ప్రశాంత ఆత్మను నాలుగవదిగా సూచిస్తూ వుంది. ఉపనిషత్ మంత్రం మనందరికీ విజ్ఞేయమైన మనము తెలుసుకొనవలసిన ఈ సత్యాన్నే మనకు సూచిస్తూ వుంది.

వినాయక చవితి నాడు చంద్రుని చూడకూడదు అంటారు. చంద్రుడు మనసుకు అధిష్ఠాన దేవత "చంద్రమా మనసోజాతః" అని పురుషసూక్తం మనందరి సమిష్టిరూపమైన విరాట్పురుషుని మనసు నుంచి పుట్టినది చంద్రుడు ఏ రెండు రోజులూ ఒకే స్థితిలో ఉండకుండా నిరంతరం తరుగుతూ పెరుగుతూ ఉండే ఈ చంద్రుడు స్థిరముగా ఒకే స్థితిలో ఉండలేక రకరకాల భావావేశాల మధ్య చంచలత్వముతో అల్లకల్లోలముగా ఉండే మనసును సూచిస్తూ వుంటాడు. వినాయకచవితి సూచించే చతుర్థస్థితి అయిన ఆ ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవాలనుకునే జిజ్ఞాసువు, చంచలమైన ఈ మనసుపై దృష్టి పెట్టకూడదు అంటే మనసు చెప్పినట్లు వింటూ అది ఆడించినట్లు ఆడటం కాకుండా, మన మనస్సును ఏమాత్రం లక్ష్యపెట్టకుండా ఏకాగ్రచిత్తుడై స్థిరచిత్తుడై అంతర్ముఖుడు కావాలి. మనసు చెప్పినట్లు చేస్తూ పోయేవాడికి జీవితంలో తృప్తివుండదు. శాంతి వుండదు. లోతైన జ్ఞానం కూడా ఉండదు. అటువంటి వాని జీవితం అధః పతనానికే దారితీస్తుంది తప్ప ఎన్నడూ ప్రగతిని పొందలేదు. ఆత్మసాక్షాత్కారాన్ని తెలుసుకోవాలనుకునే ఆధ్యాత్మిక సాధకుడు. మనసు మీదనుంచి తన దృష్టిని స్వరూపం మీదికి మరల్చాలి అని చెప్పడమే వినాయకచవితినాడు చంద్రుని చూడకూడదు అనటంలోని అంతరార్థం.

వినాయకుని రూపం చాలా విచిత్రమైనది. ఏతల్లీ తన కొడుకు ఈ రూపంలో ఉండాలని అనుకోదు. అయినా మన పెద్దలూ, ఋషులూ వినాయకునికి ఎంతో ప్రాధాన్యతని ఇచ్చారు. ఏ సత్కార్యం ప్రారంభించాలన్నా ముందుగా విఘ్నేశ్వర పూజతోనే మొదలు పెడతారు. వివాహాది శుభకార్యాలయినా, శంకుస్థాపనలు, కుంభాభిషేకాలు. చివరికీ ఆలయంలో భగవంతుని మూర్తి ప్రతిష్ఠాపనకు కూడా ముందుగా వినాయకుని పూజించి ఆతరువాత ప్రారంభిస్తారు. ఆ సమయంలో అక్కడ వినాయకుని ప్రతిమలేకున్నా ఒక వక్కను గాని, పసుపుతో చేయబడిన హరిద్రా గణపతిని గానీ అక్కడ స్థాపించి పూజ మొదలు పెడతారు.

గణపతి మూర్తి వెనుక పౌరాణిక గాథ అందరికీ తెలిసిందే. కాపాలాగా ఉంచిన బాలుడి శిరస్సును ఖండించిన తరువాత పార్వతీదేవిని మెప్పించటానికి గాను, ఆబాలుడిని పునరుజ్జీవుడిని చెయ్యటానికి ఏదైనా మృతమై ఉన్న శిరస్సును తీసుకురమ్మని శివుడు పార్షదులను పంపిస్తే వారు ఏనుగుతలను తీసుకువచ్చినట్లు చెప్తారు. ఆ ఏనుగుతలను శివుడు ఆ బాలుని మొండానికి జోడించగా ఆ బాలుడు గజవధనుడు అయ్యాడని పురాణగాధ. **పురాణాల పరిభాష ఎంతో భావ గర్భితమైనది** అది రూపక ప్రధానమైన బోధ. లక్షణాత్మకమైన ప్రతిగాథలోనూ ఎన్నో నిగూఢమైన అంతరార్థాలు ఉంటాయి. బుద్ధిమంతులు మాత్రమే శ్రద్ధతో సమర్పణ భావంతో ఆగాధలను చదివి వాటిలోని అంతరార్థాలను గ్రహించి ఆనందిస్తారు. ఆ వైశిష్ట్యం లేనినాడు బయటకు కనిపించే విషయాలకే ప్రాధాన్యత నిచ్చి సంబరపడి పోతూ వుంటారు.

శివుడు ఎక్కడో వున్న ఏనుగు తలనే ఆ బాలుడికి జోడించగలిగినప్పుడు ఆ బాలుడి సొంతశిరస్సును మాత్రం ఎందుకు జోడించలేరు. అయితే వినాయకుడు తత్వజ్ఞానాన్ని సూచించే దేవుడని సమాజాన్ని సక్రమమార్గంలో నడిపే గణనాయకుడని పురాణం ఈ వృత్తాంతం ద్వారా మనకు వివరిస్తూ వుంది. ఒక గొప్ప తత్వవేత్త అయినా లేదా సమాజాన్ని నడిపే నాయకుడు అయినా ఏనుగును పోలిన పెద్ద మస్తిష్కం, అంటే విశాలమైన భావాలు కలిగిన వారిగా ఉండాలి కానీ సంకుచిత బుద్ధి కలిగినవారు సమర్థులైన నాయకులుగానూ సాధకులకు

దారిచూపే సద్గురువులుగానూ ఎదగలేరు, గణము అంటే సమూహము గణపతి అంటే సమూహానికి, సంఘానికి నాయకుడు. అటువంటి వాడు ఖచ్చితముగా, గణపతికూడా అయ్యిఉండాలి. సమాజాన్ని నడిపే నాయకుని లోనూ తత్త్వవేత్తలోనూ ఎటువంటి గుణాలు వుండాలో గణపతి స్వరూపాన్ని మనం పరిశీలిస్తే మనకు అర్థం అవుతుంది.

గణపతికి బాహ్యసౌందర్యం లేకపోయినా ఆంతర్యంలో భావసౌందర్యం మాత్రం పుష్కలంగాఉన్నది. విఘ్నేశ్వరుడు గజముఖాన్ని కలిగి వుంటాడు. మరే ప్రాణి శిరస్సును కాక ఏనుగు యొక్క ముఖాన్నే కలిగి వుండటంలో ఒక వైశిష్ట్యం వుంది. ఏనుగు ప్రాణుల అన్నింటిలోకీ ఎంతో బుద్ధి సూక్ష్మత కలిగినది. మానవ మనుగడకు చెందిన అత్యున్న అస్థిత్వ శిఖరాలను అధిరోహించాలనుకునే తత్వవేత్తకూడా ఎంతో సూక్ష్మబుద్ధిగలిగినవాడై వుండాలి. అలాగే సమాజానికి సరియైన దారి చూపవలసిన నాయకుడు కూడా బుద్ధిహీనుడైతే అటువంటి సమాజమే చీకటి మయం అవుతుంది. విఘ్నేశ్వరుడు శూర్పకర్ణుడు అంటే చాటల వంటి చెవులు కలిగిన వాడు చాట ఎప్పుడూ సారవంతమైన పదార్థాల నుంచి నిస్సారమైన పదార్థాలను వేరు చేస్తుంది. పనికిరాని పై పొట్టును పడవేసి విలువైన పదార్థాన్ని మాత్రమే తన చెంత వుంచుకుంటుంది. అలాగే మనం అందరిమాటలూ అన్ని మాటలూ వింటూ వున్నా ఆ మాటలలోని సారాన్ని మాత్రం గ్రహించి సారహీనమైన మాటలను వదిలివేయాలి. ఇక ఈ చాటల వంటి పెద్ద పెద్ద చెవ్వులు, నవవిధ భక్తులలో మొదటది అయిన భగవత్కథా శ్రవణం భగవత్ గుణగానమనే శ్రవణభక్తిని కూడా సూచిస్తూ ఉంది. వినాయకుని గజవథనానికి ఉన్న చిన్ని చిన్ని కళ్ళు మానవజీవితంలో సూక్ష్మదృష్టికి వుండే ప్రాధాన్యతను తెలియజేస్తాయి. క్రిందపడిన ఒక చిన్న సూదిని కూడా గుర్తించగలిగే నిశితమైన దృష్టిని కలిగి వుంటుంది ఏనుగు. అలాగే మనం నిరంతరం సూక్ష్మమైన పరిశీలనా దృక్పథాన్ని కలిగి ఉండాలి. మనం ఏమరపాటువలన మనలోకి ప్రవేశించే దుర్గుణాలను ఆదిలోనే గ్రహించగలగాలి. ఏనుగు యొక్క చిన్ని చిన్ని కళ్ళు దీర్ఘ దృష్టిని కూడా సూచిస్తాయి. ఏనుగుకు ఈ దీర్ఘదృష్టి (ముందు చూపు) అత్యధికంగా ఉంటుంది అన్నది మన పూర్వీకుల విశ్వాసం.

అందుకే పూర్వకాలంలో వారసుడు లేకుండా ఏదైనా రాజు చనిపోతే ఒక ఆడ ఏనుగుతొండానికి మాలను తగిలించి దేశం అంతా త్రిప్పుతారు. ఆ ఏనుగు మాలను ఎవరి మెడలో వేస్తే వారినే రాజుగా ప్రకటించేవారు, అంగీకరించేవారు, అలాగే ఏనుగు యొక్క పొడవైన తొండము ఎంతో దూరంలో ఉండే పదార్థాల గంధాన్ని కూడా వాసన చూడగలిగి ఉంటుంది. అదే విధంగా తత్వవేత్త అయినా, నాయకుడు అయినా ఎంతో దూరదృష్టి కలిగి వుండాలి జరుగబోయే సంఘటనను ముందుగానే ఊహించగలిగే నేర్పు కలిగి ఉండాలి. గణపతికి ఉన్న రెండు దంతాలలో ఒకటి పూర్తిగా ఉండగా మరొకటి సగం మాత్రమే ఉంటుంది. పూర్తిగా ఉన్న దంతం శ్రద్ధను సూచిస్తూ ఉండగా విరిగిన దంతం మేధస్సును సూచిస్తుంది. జీవితంలో మనం పైకి రావాలంటే మనపై మనకి నమ్మకం వుండాలి. భగవంతునిపై నమ్మకము ఉండాలి. నమ్మకమే ప్రధానం. మేధస్సు తక్కువగా ఉన్నా సరిపోతుంది. కానీ శ్రద్ధలో మాత్రం లోపం ఉండకూడదు. 'శ్రద్ధావాన్ లభతే జ్ఞానం' అంటాడు భగవంతుడు. శ్రద్ధగలవాడు మాత్రమే జ్ఞానాన్ని పొందగలుగుతాడు అని.

అలాగే ఈ భగవత్స్వరూపం కేవలం తర్కం చేత మనసుకు అందేదికాదు అంటుంది ఉపనిషత్, కనుక మేధస్సు కన్నా శ్రద్ధ ముఖ్యం, మేధస్సు అంతగా లేకున్నా కృషితో, దీక్షతో, పట్టుదలతో ఒక నాయకుడు అయినా తత్వవేత్త అయినా ఎంతో గొప్పదనాన్ని సాధించ గలుగుతాడు. వినాయకుడు చతుర్భుజుడు తనకు ఒక చేతిలో అంకుశం మరోచేతిలో పాశము అంటే త్రాడు మూడవ చేతిలో మోదకము ఉండి నాలుగవ చేయి మనల్ని ఆశీర్వదిస్తూ వుంటుంది. అంకుశం మనం విషయవాంఛలను నిగ్రహించాలని తెలియజేస్తుంది. అలాగే పాశం ఒక తత్త్వవేత్త అయినా, నాయకుడు అయినా తన ఇంద్రియాలను తన అనుయాయులను కూడా అదుపులో వుంచుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. **మోదము అంటే ఆనందము ఏ ఆహారాన్ని స్వీకరించటం వలన మనకు ఆనందమూ సంతృప్తి కలుగుతాయో అటువంటి ఆహారాన్నే మనం స్వీకరించాలి.** ఆహారము అంటే కేవలం నోటి ద్వారా తీసుకునేది మాత్రమే కాదు 'ఆ హ్రియతే ఇతి ఆహారః ' మన ప్రతి ఇంద్రియం చేత స్వీకరించబడేది ఆహారమే కనుక మనం చూసే

దృశ్యాలు వినే శబ్దాలు ఇంద్రియాల ద్వారా గ్రహించబడే అన్ని విషయాలూ సాత్వికమైనవై వుండాలి. అప్పుడే అవి మోదకాలు అవుతాయి. మనకు ప్రమోదాన్ని అందిస్తాయి.

మోదకం తత్వజ్ఞానానికి ప్రతీక. అది సత్వసంపదను తెలియజేస్తుంది. మోదకాలు అంటే కుడుములు. బయటికి గొప్ప రుచికలిగినట్లుగా కనిపించవు. కానీ అవి స్వీకరించడం వలన మన ఆకలి తీరడమే కాకుండా అది ఆంతర్యంలో శుద్ధమైన సంకల్పాలని కల్పించేదిగా ఉంటుంది. ప్రారంభంలో ఏ మాత్రం రుచి లేకుండా కటువుగా విషంలా అనిపించినా క్రమేణా శాంతిని, తృప్తిని, అనంత ఆనందాన్ని కలిగిస్తుందో అదే సాత్విక సుఖం. అలా పరిణామరూపముగా ప్రశాంతమైన ఆనందాన్ని మనకు ప్రసాదించేదే మోదకము.

అంతేకాదు ఒక చేత మోదకము అది స్వీకరించి, భగవంతుడు ఆశీర్వదించడము.మరొక ఉత్తమమైన విషయాన్ని కూడా సూచిస్తాయి. మనం చేసే పనులను నేను చేస్తున్నాను అనే అహంకారంతో కాకుండా భగవంతుడు ఇచ్చిన సామర్థ్యాన్ని ఈ విధంగా సత్కార్యాలని చేస్తున్నాను అన్న సమర్పణ భావనతో మన కర్మలవంటి మోదకాలను భగవంతునికి సమర్పిస్తే అవి స్వీకరించిన భగవంతుడు మనలను ఆశీర్వదిస్తాడు అన్నది ఆ ముద్రలోని మరొక అంతరార్థం అంతమాత్రమే కాదు. ప్రేమమయ హృదయంతో పరిశీలిస్తే మరొక సున్నితమైన భావం కూడా మనకు భగవంతుని హస్తంలో స్ఫురిస్తుంది. భగవంతుడు మోదకరూపమైన తన అనుగ్రహాన్ని మనకు ప్రసాదించటానికి సదాసన్నద్ధుడై వుండి ఆ ఆనందాన్ని విస్మరించి ప్రాపంచిక కార్యకలాపాలలో నేను చేస్తున్నాను. నేను అనుభవిస్తున్నాను అన్న అహంకారంలో నిమగ్నమై ఉన్న మనలను ఒక చేతిలో మోదకాన్ని ఉంచి బాబూ ప్రశాంతత అనే ప్రసాదం సిద్ధంగా ఉన్నది. నీవు వచ్చి తీసుకో అని మరో చేతితో పిలుస్తున్నట్లుగా ఉంటుంది.

వినాయకుడు లంబోదరుడు కూడా అతను బొజ్జగణపతి అంతటా గ్రహించిన విషయాలను తన కడుపులోనే దాచుకోవడం అనే సత్యాన్ని ఆ విశాలమైన ఉదరం సూచిస్తుంది. తత్వవేత్త అయినా, నాయకుడు అయినా, తనకు తెలిసిన

రహస్యాలను సరియైన సమయంలో తగిన అర్హత కలిగిన వాళ్ళకు మాత్రమే తెలియజేయాలి. అలా రహస్యాలను దాచుకోలేని వాడు, తనతో పాటు తన సమాజానికీ, దేశానికీ హాని చేసినవాడు అవుతాడు. రహస్యాలను గుప్తంగా ఉంచుకోవటం ఉత్తమమైన లక్షణం అంటాడు చాణక్యుడు. రహస్యాలను బయటపెట్టేవాడు. అన్నీ పనులు చెడగొట్టుకుంటాడు. అలాగే ఉన్నతుడైన నాయకుడు తత్వవేత్త అందరి అభిప్రాయాలనూ వింటాడు. అందరి ఆలోచనలను సేకరిస్తాడు. ఈ లక్షణాలను సూచించేదే ఈ విశాలమైన బొజ్జ.

వినాయకుని కాళ్ళు పొట్టిగా ఉంటాయి. అందుకే వినాయకుడు వేగంగా పరుగెత్తలేడు. ఏపని అయినా, ఏ విషయంలోనైనా, తొందరపాటు పనికిరాదు అన్న సందేశాన్నిస్తాయి. వినాయకుని చిన్నికాళ్ళు.

ప్రతిదశలోనూ ఆచితూచి అడుగులు వేసేవాడు తాను తలపెట్టిన పనిని సమర్థవంతంగా పూర్తిచేయగలుగుతాడు. ఆవేశాన్ని అదుపులో వుంచుకోలేక కంగారుపడుతూ పనులు చేసేవాడు. ఏ పనినీ సమర్థవంతంగా నిర్వహించలేడు. అటువంటివారు చేసే పనులలో నాణ్యత కూడా వుండదు. వినాయకుడు గణనాయకుడు అయి వుండి చిన్న పాదాలు పెద్దతలను కలిగి ఉండటం తాను పనిచేయడంలో నిమగ్నం అవ్వడమే కాకుండా ఎవరెవరికి ఏపనిని అప్పజెప్పాలో అటువంటి కార్యనిర్వాహణ సామర్థ్యాన్ని కలిగి ఉండటం ప్రధానంగా సూచిస్తుంది. ఏదైనా సంస్థలోనైనా, సమాజంలో నైనా అనుచరుల యోగ్యతను బట్టి, సామర్థ్యాన్ని బట్టి వారికి తగిన పనిలో నియమించడంలోనే నాయకత్వంలోని నైపుణ్యాం కనిపిస్తుంది. కేవలం ఒక ప్రత్యేకమైన పనిని సమర్థవంతంగా పరిష్కరించినంత మాత్రాన ఒక వ్యక్తి నాయకుడు కాలేడు. సమాజం యొక్క సర్వతోముఖమైన ప్రగతి కోసం తనను అనుసరించే వారిచేత సమాజానికి ఉపకరించే పనులు చేయించడంలో నాయకుడికి ఉండవలసిన లక్షణాలను ఈ వినాయకుని చిన్ని కాళ్ళు పెద్ద తల సూచిస్తాయి.

ప్రమథగణాలకు నాయకుడు అయ్యేందుకు కార్తికేయునితో జరిగిన పందెంలో తన శారీరక సామర్థ్యం కన్నా బుద్ధి చాతుర్యాన్నే వినాయకుడు ఎక్కువగా

ఉపయోగించి విజయాన్ని అందుకోవడం మీకు తెలిసినదే. వినాయకుడి వాహనం ఎలుక. విష్ణుమూర్తి వాహనం గరుత్మంతుడు. శివుని వాహనం నందీశ్వరుడు. అటువంటి భారీ శరీరాలు మన ఇంటి గడపవరకూ రాగలవేమో గానీ అంతకుమించి లోనికి ప్రవేశించలేవు కానీ వినాయకుని వాహనం ఎంత చిన్న ఇంటిలోకైనా ప్రవేశించగలుగుతుంది. జన నాయకుడు ఎప్పుడూ అందరికీ అందుబాటులో వుండాలి. సామాన్యులు ఎంత క్రింది స్థాయిలోని వారయినా వారికీ తాను ఎల్లప్పుడూ అందుబాటులో వుండి చేతనయిన చేయూతను అందించి వారిని తృప్తి పరచగలిగినవారే అందరికీ ప్రియతముడైన ఉత్తమనాయకుడు కాగలగుతాడు. జనులందరికీ ఎంతో చేరువగా ఉండి వారి సుఖదుఃఖాలను పట్టించుకునేవారి నిజమైన నాయకుడు ఎలుకను వాహనంగా కలిగి ఉండటం ఈ విషయాన్ని సూచిస్తుంది.

ఎలుకకు మరో ప్రత్యేక లక్షణం వుంది. అది దేనినైనా కొరకగలుగుతుంది. కానీ అది గాలి ఊదుతున్నట్లుగా కొరుకుతుంది. అది అలా కొరుకుతున్నట్లు ఎవ్వరూ గుర్తించను కూడా గుర్తించలేరు. అలాగే నాయకుడైనా, తత్వవేత్త అయినా ఎవరినైనా మందలించవలసి వస్తే వారి పట్ల కఠినంగా ప్రవర్తించకుండా వారిలో ఆ తప్పును సరిదిద్దుకునే విధంగా స్ఫూర్తిని కలిగించేటట్లుగా ఉండాలి. వారి మనసుకు బాధపెట్టేట్లుగా ఉండకూడదు. తద్వారా ఆ నాయకుడు కూడా తన మానసిక ప్రశాంతతను కోల్పోవలసిన స్థితిరాదు. మరో ప్రక్క తను ఆశించిన మార్పుకూడా సున్నితంగా జరిగిపోతుంది. మరోకోణంలో ఆలోచిస్తే ఈ ఎలుకమాయను సూచిస్తుంది. మాయ కూడా ప్రతి మానవుని జీవితాన్ని కరిచి కరిచి చిద్రం చేస్తుంది.


ఇలా జీవితాన్ని చిందరవందర చేసే ఈ మాయను కేవలం ఒక తత్వజ్ఞాని మాత్రమే అంకుశంలోకి గ్రహించి తన అదుపులో ఉంచుకోగలుగుతాడు. దానిని అధిరోహించి తన కార్యం నెరవేర్చు కోగలుగుతాడు. ఇలా వినాయకుని వాహనమైన ఎలుక కూడా మనకు ఎన్నో సత్సందేశాలను ఇస్తుంది.

గణపతికి ఎంతో ఇష్టమైనది గరిక. గణపతి పూజలో దూర్వాయుగ్మముల పూజ అంటే గరిక జంటల పూజ ఎంతో ప్రధానమైనది. లోకుల దృష్టిలో ఏ మాత్రం విలువలేని గడ్డిపరకను ఆ వినాయకుడు తాను స్వీకరించి దాని విలువను ఎంతో పెంచాడు. అలాగే తత్వజ్ఞానులైనా, నాయకులైనా ఎవ్వరి ఆశ్రయానికీ నోచుకోని నిస్సహాయులను, జనులందరిచేత చేతకాని వారిగా పేరు పొందిన వారిని కూడా తాము స్వీకరించి. తాము ఆశ్రయం ఇచ్చి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతారు. వారిలోని నైపుణ్యాన్ని భయటికి తీసుకురా గలుగుతారు. తద్వారా సమాజంలో వారు విలువను ఎంతగానో పెంచగలుగుతారు. గరికకు ఒక అందమైన రంగుకానీ నోరూరించే రుచిగానీ ఉండవు. అయినా దానిని భగవంతునికి సమర్పించడం వలన అది ఎంతో గొప్పది అయ్యింది. అలాగే మనం చేసే ఎంతటి సామాన్యమైన కార్యాన్ని అయినా ఎంత చిన్న పనిని అయినా భగవదర్పణమైనప్పుడు భగవంతుడు ఆ పనిని ఆనందంగా స్వీకరిస్తాడు.

మరో వైపు వినాయకుని పూజలో మనం ఉపయోగించే 21 రకాల పత్రాలు. ఎన్నో గొప్ప ఔషధవిలువలు కలిగినవి. వాటిలోని ఔషధ గుణాలను గుర్తించి ఇంటింటిలోనూ వాటిని చెంతనే ఉంచుకోవటం వలన సామాన్యంగా ఇంట్లో ఎదురయ్యే సమస్యలను అందరూ తమ తమ ఇళ్ళలోనే పరిష్కరించుకోవటానికి అనువుగా ఈ వ్రత విధానం ఏర్పాటు చెయ్యబడింది. వినాయకునికి ఇష్టమైన రంగు ఎరుపు. ఎరుపురంగు క్రాంతికి చిహ్నం నిస్తేజమై ఉన్నజీవితాలలో సదుద్దేశాల పట్ల ఉన్నతమైన ఆదర్శాల పట్ల ఉత్తేజాన్ని, ఉత్సాహాన్నీ నింపడమే ఒక గొప్పనాయకుని యొక్క ఒక గొప్ప తత్వవేత్త యొక్క లక్షణం. వినాయకునికి మనం అక్షతలు సమర్పిస్తూ వుంటాం. క్షతముకానిది అంటే ఖండించబడనిదే అక్షత, భగవంతునిపై మనకున్న అఖండ విశ్వాసాన్ని ఈ అక్షతలు తెలియజేస్తాయి. వినాయకుడు ఎక్కడ ఉంటాడో వృద్ధి, సిద్ధి తనను అనుసరిస్తాయి. అభివృద్ధి లౌకికమైన సంపదలు మనం వాటి వెంట పడుతున్నంతకాలం అవి మనకు అందకుండా చేజారిపోతూ వుంటాయి. మనం వాటి నుంచి విముఖులమైనప్పుడు

అవే మనల్ని అనుసరిస్తాయి. వృద్ధి, సిద్ధి, వినాయకుని అనుసరించడంలో ఇదీ అంతరార్థం.


వినాయకుడిని వక్రతుండుడు అంటారు. అంటే తప్పుడు త్రోవపట్టి పోయేవారిని కుటిలమార్గాల్లో చరించేవారిని దండించి సరియైన మార్గంలో ప్రవేశింపచేసేవాడే వక్రతుండుడు ఆధ్యాత్మికంగా పరిశీలిస్తే మన ఇంద్రియ సమూహమే ఒక గణం గణానికి నాయకుడు మనస్సు. మనస్సు చెప్పినట్లే ఇంద్రియాలన్నీ వింటాయి. మనం ఏ సత్కార్యాన్ని ప్రారంభించదలుచు కున్నా. ముందుగా విఘ్నేశ్వరుని ప్రతిష్ఠించి పూజించినట్లుగా, ఎటువంటి ఉన్నతమైన కార్యాన్ని మనం ప్రారంభించినా మనసును స్థిరం చేసుకుని అటూ ఇటూ పరుగెడనీయకుండా ఆవేశాలకు లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో ఆకార్యాన్ని ప్రారంభిస్తే ఆ పనిని నిర్విఘ్నంగా కొనసాగి విజయవంత మవుతుంది. అన్నదే ఈ విఘ్నేశ్వర పూజలోని అంతరార్థం సామూహికముగా మనం చేసుకునే గణపతి ఉత్సవాలలో గణపతి చతుర్దినాడు విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం, నవరాత్రుల అనంతరం ఆ విగ్రహాన్ని నిమజ్జనంచేస్తాం. అప్పటివరకూ వ్యక్తరూపంలో దర్శించిన గణేశుడిని ఆపైన అవ్యక్తంగా దర్శిస్తామని, అప్పటివరకూ ఆకారంతో చూసిన వినాయకుడిని ఇక నిరాకారునిగా మనలో కొలుస్తామని అంతవరకూ అంతం కలిగిన రూపంగా కొలిచిన వినాయకుడిని ఆనాటి నుంచి అనంతమైన తత్వంగా ఆరాధిస్తామని నిశ్చయించుకోవడమే ఈ నిమజ్జనం ప్రారంభస్థాయిలో మనం విగ్రహంతో మొదలు పెట్టినా మనం అందుకోవలసిన లక్ష్యం మాత్రం నామరూపాలకు అతీతమైన ఆ అనంతపరమాత్మతత్వమే ఎప్పటికీ నామరూపాలకే కట్టుబడి ఉండటం మన పారమార్థిక పురోగతిని సూచించదు. మనకు తత్వమే అంతిమ ప్రమాణం అనిత్యములైన వస్తువులకు, వ్యక్తులకూ ఆలంబనగా ఉన్న నిత్యతత్వాన్ని గ్రహించగలిగే వారికే శాశ్వతమైన సుఖమూ శాంతి. నిమజ్జనం నాడు నాటి వరకూ ఒక విగ్రహంలోనే చూసిన వినాయకుడిని మన భగవంతుడిని ఆపై అంతటిలోనూ అందరిలోనూ గుర్తించటానికి ప్రయత్నిస్తాం. అందరితోటే స్నేహభావాన్నీ, సుహృద్భావాన్ని కలిగి ఉండటం అలవరచుకోవాలి.



సృష్టి స్థితిలయలకు ప్రతీకలైన ఓంకారానికి వ్యక్తరూపమే వినాయకుడు అని కొందరు అంటారు. అ.ఉ.మ. అన్న అక్షరాలతో ఏర్పడిన ఓంకారంలో అకారం ఆ వినాయకుని పాదాలకాగా ఉకారం అతని విశాలమైన ఉదరం ఇక మకారమే ఆ వినాయకుని ముఖమండలం అని వర్ణిస్తారు. జ్ఞానేశ్వరీ భగవద్గీతలో సంత్‌జ్ఞానేశ్వర్ పద్మాసనంలో కూర్చుని వున్న వినాయకుని పాదాలు దేవనాగరి లిపి లోని అకారం ఆకృతిలో ఉండగా, విశాలమైన ఉదరభాగం దేవనాగరలిపిలోని ఉకారం ఆకృతిలో వుండగా, తొండముతో కూడిన వినాయకుని ముఖం దేవనాగరిలిపిలోని మకారం యొక్క ఆకృతిలో ఉన్నట్లు దర్శించారు. సంత్‌జ్ఞానేశ్వర్ వినాయకుని మూర్తిని తీసుకు వచ్చి షోడశోపచారములు చెయ్యడం అనేది తరతరాలుగా మనకి పరంపరగా మనకు వస్తున్నప్పటికీ సామూహికముగా జరపడం అనేది. జనులందరి మధ్యా ఐక్యమత్యాన్ని నింపడానికి జనులను ఒక మహోన్నత లక్ష్యం కోసం సంఘటితపరచడానికి ప్రారంభమైనది. ధ్యానములకు ధ్యేయమూర్తి జిజ్ఞాసువులకు జ్ఞానమూర్తి సకలశుభాలను చేకూర్చే మంగళమూర్తి అయిన వినాయకుడు నాయకులకు మరియూ తత్వవేత్తలకూ ఆదర్శరూపం ఇంతటి అలౌకిక దార్శనికత కలిగిన వినాయకుని పూజా విధానాన్ని మనకు అందించి జీవితంలో అడుగడుగున వచ్చే అడ్డంకులను ధైర్యంతో ఉత్సాహంతో మహోన్నతమైన మానవజీవిత లక్ష్యంగా అడుగులు వేసేందుకు స్ఫూర్తిని అందించిన మహనీయులైన మనమహర్షులకు శతకోటి వందనాలు సమర్పిద్దాం.

గణేష్ మహరాజ్‌కీ జై

భారతీయుని గా జీవించు...
భారతీయ ఉత్పత్తులనే వినియోగించు...



శ్రీ రాజీవ్ దీక్షిత్ వారి ఉపన్యాసములు

తెలుగు పుస్తక రూపములో

1) ఆరోగ్యరహస్యములు
2) ఆరోగ్యరహస్యములు-2 (గోధన్ - ఉత్తమ్ మాహేశ్వరి)
3) గణపతి ఉత్సవాలు ఎందుకు?
4) ఇది స్వాతంత్ర్యమా? బానిసత్వమా?
5) విషరహిత ఆహారము

భారతీయులారా! పై గ్రంథాలను ప్రచారం చేయండి పైరసీ చేయకండి...



గణపతి ఉత్సవాలు

స్వదేశంలో - స్వధర్మంలో

ఎందుకు ?